


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 19 | అక్టోబర్ | 2025 | పేజీలు : 22












# బంద్ సక్సెస్



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జాక్ ఇచ్చిన బంద్ శనివారం ఉమ్మడి జిల్లాలో విజయవంతం అయింది. వ్యాపార , వాణిజ్య వర్గాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి. బంద్ ను విజయవంతం కోరుతూ బీసీ జేఏసి సంఘాలు, వివిధ పార్టీల నేతలు మిగతా 2లో..

**బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపార , వాణిజ్య వర్గాలు**

**పార్టీలకు అతీతంగా నిరసనలు ర్యాలీలు, మానవహారాలు**

**బంద్ లో పాల్గొన్న బీజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, వామ పక్షాలు, బీసీ సంఘాలు**

**రోడ్డెక్కని బస్సులు**

## అల్లుకున్న తీగలు పొంచి ఉన్న ప్రమాదం

### భయాందోళనలో స్థానికులు



2 లో




4 లో

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రధాన లక్ష్యం

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## మెరుగైన న్యాయ సేవలు అందించాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి



2 లో

## నేడు 88 సర్వేయర్లకు సీఎం చేతుల మీదుగా ఆర్డర్స్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా నుండి శిక్షణ పూర్తి చేసుకున్న 88 మంది సర్వేయర్లకు ఆదివారం సీఎం చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకో నున్నట్లు జిల్లా ల్యాండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహమూర్తి తెలిపారు.88 మంది సర్వేయర్లను ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్ లో ఆదివారం జరగబోయే కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళనున్నారు. ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తరలించడం జరుగుతుందని నరసింహమూర్తి తెలిపారు.

## అల్లుకున్న తీగలు పొంచి ఉన్న ప్రమాదం

### భయాందోళనలో స్థానికులు



దంతాలపల్లి,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉన్నది. పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ తో పాటు స్తంభాలు,వైర్లను చెట్లు కొమ్మలు,పిచ్చి మొక్కల తీగలు చుట్టేశాయి. కరెంటు తీగలను అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం దగ్గర, ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా, ఎస్టీ బాలుర వసతి గృహం ముందు ఉన్న స్తంభాలతో పాటు మరికొన్ని చోట్ల పిచ్చి మొక్కలు తీగలు అల్లుకున్నాయి. వర్షాలు వస్తే వర్షం నీటిక కింది నుంచి పారిన చెట్ల తీగల నుంచి కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని విద్యుత్ అధికారులే చెబుతుంటారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను,అల్లుకున్న తీగలను తొలగించి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మీద భారం పడకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బంద్ సక్సెస్

మొదటి పేజీ తరువాయి..

కదం తొక్కారు. రహదారుల పై మానవ హారాలు నిర్వహించి రిజర్వేషన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. ఉదయం నుండి బస్సులు రోడ్డెక్క లేదు. దుకాణాలు తెరుచుకోలేదు. పెట్రోల్ బంక్ లు మూత పడ్డాయి. పాఠశాలలు, కళాశాలలకు ముందస్తుగా సెలవు ప్రకటించారు. అత్యవసర విభాగాలు వినహా అన్ని వర్గాల ప్రజలు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్ కు బీజేపి తో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ , బీఆర్ఎస్, వామ పక్షాలు , బీసీ కుల సంఘాలు పాల్గొని





బంద్ ను పర్యవేక్షించాయి. ఉమ్మడి జిల్లాలోని వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి , పరకాల లో ఉన్న ఆర్టిసి బస్సు డిపో ల ఎదుట బీసీ జేఏసి, వివిధ పార్టీ నాయకులు బైఠాయించారు. బస్సులు బయటకు పోకుండా ఆర్టిసి డిపో ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. దీంతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. దీంతో ప్రయాణికులతో రద్దీగా ఉండే ఆర్టిసి బస్టాండ్ లు వెలె వెలబోయినాయి. బంద్ సందర్భంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో పక్క బంద్ కు మద్దతుగా ఉమ్మడి జిల్లా లో భారీ బైక్ ర్యాలీ లు నిర్వహించారు.





## మెరుగైన న్యాయ సేవలు అందించాలి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ : కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి సూచించారు. శనివారంజనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్ లో 10ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగానిర్మించే భవనం లో





అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలుచేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలనిసూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనంలో దీపావళి సంబరాలు

## చిన్నారులతో దీపావళి సంబరాలు జరుపుకున్న న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 18 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని బాలసదనంలో దీపావళి సంబరాలు ముందస్తుగా ప్రారం భమయ్యాయి. బాలసదనంలోని చిన్నారులతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ దీపావళి సంబరాలు జరుపుకున్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అద్వర్యలో శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని బాలసదనంను సందర్శించిన న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా జడ్జి ఎస్ వి పి సూర్య చంద్రకళ






ముఖ్యఅతిథిగా పాల్గొని దీపావళి పండుగ గురించి పిల్లలకు వివరించి టపాసులు కాల్చి పిల్లలకు స్వీట్స్, అరటిపండ్లు, టపాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్, బార్ అసోసియేషన్ జెనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం.మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, బాల సదనం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు లీజ్ పేరుతో మోసం.. 9 మందిపై కేసు నమోదు

భీమదేవరపల్లి, అక్టోబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో చెరువు లీజ్ పేరుతో జరిగిన మోసపూరిత ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై కమలాపూర్ గ్రామానికి చెందిన అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాల మేరకు ముల్కనూర్ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సంపత్, కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్లు కనకయ్య, రాంబాబు, పోచయ్య, రవి, మొగిలి, పెద్ద కనకయ్య తదితరులు చెరువు లీజు పేరుతో అశోక్ వద్ద నుండి డబ్బులు స్వీకరించినట్లు సమాచారం. కానీ ఆ చెరువును ఆయనకు ఇవ్వకుండానే నారాయణగిరి గ్రామానికి చెందిన మరొకరికి అనుమానాస్పదంగా లీజ్ ఇచ్చి మోసం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సంఘటనపై స్థానికంగా చర్చకు దారితీసింది.



## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### మల్హర్ లో బిసి బంద్ విజయవంతం

మల్హార్, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మండలంలో శనివారం చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పక్కాగ అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీలతో పాటు బీసీ సంఘాలు, బంద్ లో పాల్గొన్నారు. దీంతో మండలంలోని విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ జంక్షన్, కొయ్యూరు ప్రదాన రహదారి పై బిసి జేఏసీ నాయకులు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపడంతో ఇరువైపులా మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వ్యాపార, వాణిజ్య సంస్థలు సైతం బంద్ కు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచాయి. అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో శాంతియుత వాతావరణంలో ఈ బందు విజయవంతమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విజయవంతంగా బీసీ బంద్

## సంపూర్ణ బంద్ కు సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థలు



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 18 సూర్య మెజర్ న్యూస్: వాడ బలిజ సేవా సంఘం మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలిగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ అంబేద్కర్ సెంటర్లో భూపాలపట్నం టు భద్రాచలం ప్రధాన రహదారిపై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ కు జాతీయ బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు మరియు బీసీ నాయకులు తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు తెలియజేయడం జరిగింది. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల హైకోర్టు ఈ యొక్క రిజర్వేషన్ను కొట్టి వేయడం జరిగింది. దాని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ కు వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు మీకున్నటువంటి హక్కులను అడగడం లేదు మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలని కోరుతున్నాము తప్ప మీదే మేము అడుక్కోవడం లేదు మాకు రావలసింది మాకు ఇవ్వాల్సిందే లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి



తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా వాడ బలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు.ఈ బంద్ కు సహకరించి మద్దతు తెలిపినటువంటి కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ సీపీఐ పార్టీ నాయకులకు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ యొక్క బంద్ శాంతియుతంగా ప్రశాంతంగా జరుగుటకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి సహకరించిన ఎస్సై కొప్పుల తిరుపతిరావు కి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, మండల అధ్యక్షులు బొల్లె సునీల్, ఉపాధ్యక్షులు డర్ర రవి, సహాయ కార్యదర్శి తోట సతీష్, యువ నాయకులు కొక్కురి ముత్యాలరావు, బానారి సమ్మయ్య, కాపు సంఘ నాయకులు కళాధర్, రావు గార్లపాటి రవి, జక్కుల శ్యాము, వెంకటేశ్వర్లు బోల్లె సారయ్య, సువ్వ వెంకటేశ్వర్లు, కొప్పుల వినోద్, నాగేశ్వరరావు, విజయ్, దినేష్, సాయి, జయరాం, పాండురాజు, నరసింహారావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ముగిసిన మద్యం టెండర్లు

## 59 మద్యం షాపులకు1055 దరఖాస్తులు

భూపాలపల్లి ప్రతినిధి అక్టోబరు 18.మేజర్ న్యూస్: జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో మద్యం శనివారం సాయంత్రం మద్యం టెండర్లు దాఖలు ముగిశాయి. జయశంకర్ ములుగు జిల్లాలకు 59 షాపులు ఉండగా 1055 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తు మూడు లక్షల చొప్పున దరఖాస్తు ఫీజులను చెల్లించారు. గత ఏడాది 59 మద్యం షాపులకు 2161 దరఖాస్తులు వచ్చాయి. గతంతో పోలిస్తే సగం దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇది ఇలా ఉంటే మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రభుత్వ ఆదాయానికి గండికోట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత నెల 26 న మద్యం షాపులకు టెండర్లు ప్రక్రియ ప్రారంభమయ్యాయి. గత ఏడాదిలో 59 షాపులకు 43.22 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ప్రస్తుతం 1055 దరఖాస్తులు వచ్చాయి. అంతేకాక మద్యం షాపుల టెండర్లు ప్రక్రియ ప్రారంభం నాటి నుండి టెండర్ల కు దరఖాస్తులు రాలేదు. చివరి రెండు రోజులు నే మద్యం వ్యాపారులు సిండికేట్ లుగా మారి దరఖాస్తు చేశారు. శనివారం సాయంత్రం వరకు 59 షాపులకు 1055 దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉంటే అత్యధికంగా మల్లంపల్లి జంగాలపల్లి రేగొండ మొగులపల్లి మండలాల్లోని మద్యల షాపులకు దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్ లో మద్యల షాపులకు ఎక్సైజ్ అధికారులు డ్రా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయంలో టెండర్లు సాఫీగా ముగిసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ వి శ్రీనివాస్ తెలిపారు.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తితో భేటీ అయిన జిల్లా కలెక్టర్, ఎస్.పి



భూపాలపల్లి ప్రతినిధి అక్టోబరు 18.మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ సి .హెచ్. రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్ .పి. కిరణ్ ఖరే శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు.



న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్. పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ గారు, సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రధాన లక్ష్యం

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డిని కోరారు. శనివారంహన్మకొండలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తరచుగా విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి కొత్త ఆపరేషన్ విభాగాలు, సబ్స్టేషన్ల మంజూరు అత్యవసరమని కోరారు.

### కొత్త ఆపరేషన్ విభాగాల ఏర్పాటుకు ప్రతిపాదన

జనగామ జిల్లాలోని జాఫర్గఢ్, లింగాల ఘన్పూర్, చిల్పూర్ మండలాల్లో ఒక్క ఆపరేషన్ విభాగం మాత్రమే ఉండడం వల్ల సేవలు సమయానికి అందడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే కొత్త విభాగాల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కునూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం, మల్కాపూర్ ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం, వాడిచెర్ల ప్రధాన కేంద్రంగా కొత్త ఆపరేషన్ విభాగం ఏర్పాటు చేయాలన్నారు.జాఫర్గఢ్ మండలంలో 7 సబ్స్టేషన్లు ఉన్నప్పటికీ, లోడ్లు వేగంగా పెరుగుతున్నందున కొత్త 132/33కెవి సబ్స్టేషన్ అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక మరియు గృహ లోడ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. కొత్త సబ్స్టేషన్ ఏర్పడితే విద్యుత్ సరఫరా నాణ్యత పెరుగుతుందని లో వోల్టేజ్ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. స్టేషన్ ఘనపూర్ మండలంలోని నారాయణపూర్, చిల్పూర్ మండలంలోని నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో తక్కువ వోల్టేజ్ సమస్యలు తీవ్రమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు మోటార్లు కాలిపోవడం, పంటలకు నీటి సరఫరా అంతరాయమవడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో నారాయణపూర్, నష్కల్, పల్లగుట్ట గ్రామాల్లో 33/11కెవి సబ్స్టేషన్ల మంజూరు చేయాలని కోరారు. రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే లో వోల్టేజ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి అన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎన్పీడిసిఎల్ సీఎండి వరుణ్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి హామీ ఇచ్చారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసిందే ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించింది.ఈ బంద్కు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కొరకు సర్వే నిర్వహించి శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపియడం జరిగింది. బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇస్తే ప్రజలు కాంగ్రెస్ వైపు ఉంటారని దురుద్దేశంతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గవర్నర్ ను మధ్యలో అడ్డు పెట్టుకొని నాటకం చేస్తుందని విమర్శించారు.అందుకే గవర్నర్ అట్టి ఆర్డినెన్సును ఎటు తేల్చకుండా పెండింగులో పెట్టారు అన్నారు.అని దీనికంతటికీ ముఖ్య కారణం కేంద్రలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని విమర్శించారు. మాకు కోర్టుల మీద గౌరవం,నమ్మకం ఉంది.కావునా బీసీ లందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావాలని సూచించారు. ఇట్టి





కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్,సుంకరి రామచంద్రయ్యా , పి సి సీ సభ్యులు చల్లూరి మధు , అన్ని సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో బిసి బంధు విజయవంతం.జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ బందు శనివారం విజయవంతం అయింది. బంద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్ డిపో వద్ద బస్సులు బయటకు వెళ్లకుండా అఖిలపక్షం జేఏసీ ధర్నా నిర్వహించారు. మెయిన్ రోడ్డు వెంట ఉన్న వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా మూసివేశారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు.

# బీసీ బందు విజయవంతం




## తొర్రూర్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

తొర్రూర్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని వాపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. బీసీ పోరాట సంఘాల రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా తొర్రూర్ నేడు భారీ నిరసన ప్రదర్శన రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మర విశ్వేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మార్స్ లైన్ డివిజన్ కార్యదర్శి మంసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మంజంపల్లి వీరన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట సాయిలు ఊడుగుల చిన్న లింగయ్య హెచ్ యాకయ్యసిపిఎం నాయకులు సోమిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటు ఆమోదాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లుకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంటే ఒక రాష్ట్రంలో బిజెపి పార్టీ బందుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. రాజకీయ ద్వంద వైఖరి కాకుండా చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వపై ఉందని వారన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి చేతులు దులుపుకోవడం కాదని రాష్ట్రంలోని అన్ని పార్టీలు కుల సంఘాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఉందన్నారు. బిజెపి కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలు అవకాశవాద వైఖరితో ప్రజలను మోసం చేసే మరోసారి ఓట్ల ద్వారా అధికారం సంపాదించాలని చేస్తున్న కుట్రలను అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42% రిజర్వేషన్ను బీసీలకు చట్టబద్ధత యుద్ధ ప్రాతిపదికల కల్పించకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు హోమ బిక్షపతి సిపిఎం మండల నాయకులు వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాస్ లైన్ డివిజన్ నాయకులు చింతా నవీన్ న్యూ డెమోక్రసీ నాయకులు తండా సురేష్ తోపాటు సాయి మల్లు కిరణ్ ఏకాంతం వెంకన్న పుల్లయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 18 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు జ్టిఇ/ /రీరీర్ట్.ఙజ్ఞాఃఙ్ఞ్బ.జౌ౨.జీ్.ఙ్ఛజ్ఞాఃఙ్ఞ్బటజీటఙజీఃఙ/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

## పశువులకు అందని వైద్య సేవలు

**జీవాలకు అందని ఉచిత మందులు,చికిత్సలు**

**సంచార వైద్యశాలలో మందుల్లేవ్ అంటున్న సిబ్బంది**

**పశు వైద్య శాలలు ద్వారా అందని సేవలు**

**ప్రభుత్వ మందులను ప్రైవేటుకు చేరవేస్తున్నట్లు ఆరోపణలు ?**





దంతాలపల్లి,అక్టోబర్ 18 : పేరుకే ఇంటి వద్దకు ... సంచార పశు వైద్యం అం టున్న మండల ప్రజలు. ఆపదలో ఉన్న వ్యక్తుల కోసం 108 ద్వారా వైద్య సేవలను అందించిన తరహాలోనే రోగాలు, ప్రమాదాల్లో గాయపడిన మూగజీ వాలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం 2016లో సంచార పశువైద్యశాలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా 1962 పేరుతో వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా,ఈ వాహనంలో పశు వైద్యుడు, పారామెడికల్ సిబ్బంది,మందులు ఉంటాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంచార పశువైద్యశాలలు మూగజీవాలకు వైద్యం అందించడంలో విఫలం అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయి. పశువులకు సంచార వైద్యశాలలో జీవాలకు ఉచిత వైద్యంతో పాటు మందులను పంపిణీ చేయవలసి ఉంది. మూగజీవాలకు ఆపద వస్తే టోల్ ఫ్రీ నెంబర్ తో ఫోన్ కాల్ చేస్తే ఆ చెప్పండి.. మేము చాలా దూరంలో ఉన్నాము.మీ మూగజీవానికి ప్రమాదం జరిగి కాలు విరిగింది అని చెబుతున్నారు కాబట్టి దగ్గర్లోని పట్టణానికి వెళ్లి మందులు తీసుకుని రండి.. అలా అయితే మేము వచ్చి చికిత్స చేస్తాము.మా దగ్గర మందులు లేవు. వచ్చి మాత్రం ఏం చేయాలి అని నిర్లక్ష్యం సమాధానం చెబు తున్నారని, ప్రమాదంలో గాయపడిన మూగజీవాల ప్రాణాలు కోల్పోతున్నా యని,అలాగే మండలంలో ఉన్న రెండు పశు వైద్య ఆసుపత్రుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి మందులు సరఫరా అవుతున్నా,రైతులకు దరి చేరడం లేదని, ప్రభుత్వం మందులను ప్రైవేటు మందుల షాపులకు చేరవేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పశు వైద్య సంచార వాహనాలు అలంకారప్రాయంగా తిరుగుతున్నాయి రైతు పడిదం నరేందర్ దంతాలపల్లి మండలంలో ఉన్న రెండు పశు వైద్య ఆసుపత్రులు, సంచార పశు వైద్యశాలలో మూగజీవాలకు సరియైన వైద్య సేవలు అందడం లేదు. శనివారం మా ఇంటి పెంపుడు కుక్క రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి కాలు విరిగింది.1962 నెంబర్ కు ఫోన్ చేసి వైద్య సేవ నిమిత్తం అడుగగా మేము చాలా దూరంలో ఉన్నాము,మా దగ్గర మందులు లేవు,మీరు మందులు తీసుకుని వస్తానంటే మేము వచ్చి చికిత్స చేస్తాం అని సిబ్బంది అంటున్నారు. రెండు,మూడు గంటలు వేచి చూసిన కూడా సంచార పశువైద్య వాహనం రాకపోయేసరికి నా పెంపుడు కుక్క చనిపోయింది. గత రెండు సంవత్సరాల క్రితం కూడా మా ఇంట్లో పశువుకు జబ్బు చేస్తే చికిత్స నిమిత్తం ఫోన్ చేస్తే ఇదే సమాధానం వచ్చింది.సంబంధిత జిల్లా అధికారులు పశు వైద్య,సంచార వైద్యశాలలను తనిఖీ చేసి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.






## కల్యాణ లక్ష్మి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



గార్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మా ప్రభుత్వం పని చేస్తుంద ని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 29 కళ్యాణ లక్ష్మీ 60 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య 29 కళ్యాణ లక్ష్మీ,60 సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిధారులకు అందజేశారు. అంజనాపురం గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు చిలక బాబుని పరామర్శించారు. చిలకబాబు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో పి ఎ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్ ఇల్లందు మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి హతి రామ్ భూక్యా నాగేశ్వర్ రావు యాకుబ్ పాషా మండల నాయకులు తహసీల్దార్ శారద ఎంపీడీఓ మంగమ్మ సీఐ రవికుమార్ ఎస్ ఐ రియాజ్ పాషా సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

### ఎల్.బి కళాశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి అధ్యాపకుల నిరసన



వరంగల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ నిర్వహించింది.ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలతో పాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. విద్యాసంస్థలు,వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బంద్లో పాల్గొన్నాయి.కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు,విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి.వరంగల్ లోని ములుగు రోడ్ వద్ద నున్న లాల్ బహాదూర్ కళాశాలలో అధ్యాపకులులు,కలశాల సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి బీసీ బందుకు మద్దతుగా నిరసన తెలిపారు.కార్యక్రమంలో సదానందం, రవీందర్,సుధాకర్, సతీష్,నగేష్, శ్రీనివాస్, యాకయ్య, శ్రీనివాస,రాధిక,మమత తదితరులు పాల్గొనగా రాజేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,మధుకర్ రావు,రమణారెడ్డి,విజయ్ కుమార్ వారికి మద్దతు తెలిపారు.

## అల్లం దంపతుల సౌజన్యంతో క్రీడా దుస్తులు పంపిణీ




గీసుగొండ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): (ప్రొఫెసర్ జయశంకర్) అక్కంపేట క్రికెట్ లీగ్ సీజన్ – 5 మొగిలిచర్ల క్రికెట్ గ్రౌండ్ లో ప్రారంభమయ్యాయి.క్రికెట్ లీగ్ సీజన్ 5 లో పాల్గొనే క్రీడాకారులకు ప్రజా సేవకులు అల్లం స్వప్న దేవి బాలకిషోర్ రెడ్డి దంపతులు రూ.46 వేల విలువగల క్రీడా దుస్తులను పంపించగా అల్లం మర్రెడ్డి క్రీడా కారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రేగుల రాజు,కందకట్ల రాజేందర్, వాసవి నరేష్, రాయరాకుల శ్రీకాంత్, వివిధ జట్ల కెప్టెన్లు, కందికొండ రాజ్ కుమార్,తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు



గీసుగొండ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన అడువాల లాస్య అఖిల్ దంపతుల పుత్రిక అవిన్య ప్రథమ పుట్టినరోజు మహోత్సవ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయ్ చందర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కానుక అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంగర రవి కుమార్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు,మండల ప్రధాన కార్యదర్శి కందికొండ ప్రదీప్,కౌన్సిల్ సభ్యుడు జాన్ విక్రమ్,జిల్లా కార్యవర్గ సభ్యులుఅల్లం ,కేదారి, మండల కార్యదర్శి మర్రి కుమార్, కత్తి వెంకటేశ్వర్లు,జల్లెల శివ,అల్లం చిరంజీవి,చుక్క కార్తిక్, షాబోతు భిక్షపతి,జెట్టి రాజేష్,గురజాల కిరణ్,బొల్లం భాస్కర్,చల్లా నాగరాజు, తాల్లపెల్లి వేణు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ప్రశాంతంగా బీసీ బంద్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోఉదయం నుండి బీసి బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. దీంతో వెంకటాపురం ఆర్టీసీ బస్సు స్టాండ్ బస్సులు నిలిచిపోయాయి. బీసీ రిజర్వేషన్లలో న్యాయం చేయాలంటూ బీసీ సంఘాలుపిలుపునిచ్చింది. దీంతో వెంకటాపురం బస్టాండ్లో రద్దీ లేకుండా కనిపించింది. బస్సులు నిలిచిపోవడంతో రోజువారీ ప్రయాణికుల సందడి లేక వెలవెలబోతుంది.గంటల





తరబడి వేచి ఉన్నా కొందరు ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరడానికి ఇబ్బంది పడ్డారు. అత్యవసరంగా ఆటోల్లో ఇతర ప్రైవేటు వాహనాల్లో అధిక చార్జీలు చెల్లించి ప్రయాణం సాగిస్తున్నారు. బంద్ కారణంగా వెంకటాపురంలో పెట్రోల్ బంక్ వ్యాపారాలు,హోటళ్లు కిరాణా షాపులు బట్టల షాపులు కూరగాయల షాపులు స్కూల్లో ఐమూతపడ్డాయి. ఈ బంద్ లో అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు పాల్గొన్నాయి. ఈ బంద్ ప్రభావం వల్ల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.





# తాడిచెర్ల హెచ్ పి పెట్రోలు బంకులో ఘరాన మోసం

**వినియోగదారులకు కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకం బట్ట బయలు**

**నిత్యం ఎంత మందిని మోసం చేస్తున్నారంటూ నిలదీత**

**పొరపాటు జరిగింది నీ డబ్బులు తిరిగిస్తామని బుకాయింపు**

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి**

మల్హర్, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : తాడిచెర్ల హెచ్ పి పెట్రోలు బంకులో ఘరాన మోసం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సింగరావు తన ద్విచక్ర వాహనంలో రూ 640 రూపాయల పెట్రోలు కొట్టించుకునేందుకు ముందుగానే బంక్ సిబ్బందికి డబ్బులు చెల్లించగా బంకు సిబ్బంది పెట్రోల్ గన్ ను ట్యాపరింగ్ చేస్తు రూ 170 నుండి డిసిప్లే రీడింగ్ మీటర్ కొనసాగుతన్నట్లు వినియోగదారుడు గమనించి నిలదీయగా వినియోగదారుడు చెల్లించిన రూ 640 రూపాయల పెట్రోలు కు బదులు రూ 800 రూపాయలకు పైగా పెట్రోల్ కొట్టినట్లు రీడింగ్ ప్లే అయినట్లు ఈ తతంగం అంత క్షణాల్లోనే జరిగినట్లుగా వినియోగదారుడు వాపోయారు. ఇదే వినియోగదారుడు గత వారం రోజుల క్రితం తన ట్రాక్టర్లో రూ 2000 రూపాయల డీజిల్ కొట్టించుకోగా తక్కువ డీజిల్ తో మోసపోయినట్లు గమనించి అప్రమత్తంగా వ్యవహరించడంతో ఈ ఘరాన మోసం బట్టబయలు అయినట్లు వినియోగదారుడు పేర్కొంటున్నాడు. ఈ విషయం పై బంక్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగడంతో వినియోగదారునికి బంక్ యజమాని ఫోన్ చేసి పొరపాటు జరిగింది నీ డబ్బులు నీకు తిరిగి చెల్లిస్తామని బుకాయించినట్లు తెలిసింది. అక్కడే ఉన్న మిగత వినియోగదారులు సైతం




పెట్రోలు నాణ్యత లేదంటూ పెట్రోలు నాణ్యత పరిక్షించే ఫిల్టర్ పేపర్ ను అడుగగా ఫిల్టర్ పేపర్ లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దబాయించడం కొసమెరుపు. దీంతో వినియోగదారులు బంక్ లో కనీస సౌకర్యాలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్షణ చేసే నాథుడే లేడంటూ వినియోగదారులు వాపోతున్నారు. కాగా ఇదే హెచ్ పి పెట్రోలు బంకులో గతంలో ఓ వినియోగదారుడు బాటిల్ లో పెట్రోలు కొట్టించుకోగా పెట్రోలు కు బదులు నీళ్లు కలిసిన పెట్రోలు రావడం గతంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఫోన్లో సంప్రదించగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా తూతూ మంత్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో లేక నిబంధనలు పాటించకుండా వినియోగదారులకు కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకం పై కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.






# నిఘా నీడలో ములుగు జిల్లా



ములుగు టౌన్, అక్టోబర్18, మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ఇప్పుడు ఆధునిక సాంకేతిక నిఘా వలయంలోకి పూర్తిగా అడుగుపెట్టింది. జిల్లా వ్యాప్తంగా 200కి పైగా అత్యాధునిక సీసీ కెమెరాలు నిరంతరంగా పనిచేస్తూ ప్రజా భద్రతను కాపాడుతున్నాయి. ఈ కెమెరాలన్నీ ములుగు జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ మరియు భద్రతా వ్యవస్థల సమన్వయానికి రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి కూడా అనుసంధానమై ఉన్నాయి. జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ఆధ్వర్యంలో ప్రజలకు అనునిత్యం శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ విస్తృత సేవలు అందిస్తోంది. జిల్లా ప్రజల భద్రత అత్యంత ప్రాధాన్యంగా, సాంకేతికతను వినియోగించి నేరాలను తగ్గించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కెమెరాలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించనున్నట్లు తెలుస్తోంది.

### అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ సీసీ కెమెరాలు..

జిల్లాలోని 9మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం విశేషం. పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేయడం ద్వారా నేరాలను

## స్మార్ట్ సర్వైలెన్స్ విస్తరణలో ముందడుగు



నియంత్రిస్తూ -శాంతిని బలోపేతం చేస్తోంది. గ్రామీణ ప్రజల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు, అసాంఘిక కార్యకలాపాలపై క్షణక్షణం పర్యవేక్షణ చేయడానికి ఈ కెమెరాలు కీలకంగా మారుతున్నాయి. జిల్లాలోని ప్రధాన రహదారులు, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి కీలక ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా నాలుగు ఏఎన్పీఆర్ (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్) కెమెరాలను ములుగులో అమర్చారు. ఇవి ప్రతీ సెకనుకి ఒక ఫోటో చొప్పున వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను స్వయంచాలకంగా క్యాప్చర్ చేసి నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రహదారి భద్రతా చర్యల్లో భాగంగా సోలార్ పవర్ ఆధారిత కెమెరాలను కూడా ముఖ్య ప్రాంతాల్లో అమర్చారు. విద్యుత్ సరఫరా అంతరాయం వచ్చినా ఈ కెమెరాలు నిరంతరంగా పనిచేస్తాయి.

### మేడారం జాతర నేపథ్యంలో
### కీలకంగా మారనున్న సీసీ కెమెరాలు

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయంలో ప్రత్యేక భద్రతా చర్యల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. మహాజాతరకు కోటిమందికి పైగావచ్చే అవకాశం ఉన్నందున నిత్యం పహరా కాస్తూ నేరస్థులను పట్టించేందుకు ఉపయోగపడుతున్నాయి. ఈకెమెరాలు మేడారం జాతర సందర్భంలోనే కాకుండా



నిత్యం ఉపయోగంలో ఉంటున్నాయి. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాల నిఘాలో ములుగు జిల్లా భద్రత : పి.శబరీష్, ఎస్పీ, ములుగు జిల్లా ములుగు జిల్లా ప్రజల శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీసు శాఖ ముందుకు పోతోంది. తమ శాఖ పరిధిలో జిల్లా అంతటా స్మార్ట్ సర్వైలెన్స్ను విస్తరించడానికి చర్యల తీసుకుంటున్నాం. రోడ్డు ప్రమాదాలు, నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, నార్కోటిక్ కార్యకలాపాలపై పరయవేక్షణ చేస్తున్నాం. భద్రత మెరుగుపడటంతో ప్రజల్లో భద్రతా భావన పెరుగుతోంది. జిల్లాలోని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానంగా ఉండటంతో పాటు రాష్ట్ర డీజీపీ కార్యాలయ కంట్రోల్ లో ఉంటుంది. ప్రజల శాంతి భద్రత పరిరక్షణలో సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్నాం.




# బీసీ రిజర్వేషన్లు బిక్ష కాదు హక్కు

### బిసి బంద్ కు న్యాయవాద సంఘాల సంపూర్ణ మద్దతు

వరంగల్ లీగల్ :అక్టోబర్ 18: మేజర్ న్యూస్ (సూర్య): బీసీ రిజర్వేషన్లు బిక్ష కాదు హక్కు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలన్న డిమాండ్ మేరకు బీసీ హక్కుల సాధన బంద్ కు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల న్యాయవాదులు శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. జిల్లా కోర్టు గేటు ముందు ప్లకార్డులతో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ లు మా




ట్లాడుతూ బీసీలు రాష్ట్ర జనాభాలో అతి పెద్ద వర్గం అయినప్పటికీ, సమాన అవకాశాలు దక్కలేదని,అందుకే బీసీ రిజర్వేషన్ 42 శాతం కు పెంచి,ఆ బిల్లును పార్లమెంట్లో వెంటనే ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చడం అత్యవసరమన్నారు.బీసీలకు న్యాయం చేయడం అంటే సామాజిక న్యాయం సాధించడమేనని,విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సరైన వాటా దక్కే వరకు ఈ ఉద్యమం ఆగదని ,వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం కోసం ప్రతీ ఒక్కరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిస్తూ, బీసీ రిజర్వేషన్ల సాధనలో న్యాయ వాద సంఘాలు ముందు వరుసలో నిలిచి పోరాడుతాయన్నారు.అనంతరం న్యాయవాదులు కాళోజీ సెంటరు నుండి అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ నిర్వహించి నినాదాలతో తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, కార్యవర్గ




సభ్యులు మర్రి రాజు, హనుమకొండ ప్రధాన కార్యదర్శికొత్త రవి, కోశాధికారి సాంబశివరావు, సీనియర్ న్యాయవాదులు గుడిమల్ల రవి కుమార్ , చిల్లా రాజేంద్ర ప్రసాద్ , ఆనంద్ మోహన్, గంధం శివ,రామగోని నర్సింగరావు, సాయిని నరేందర్,నల్ల మహాత్మ, గుర్రాల వినోద్ , వి వి రత్నం, జి విద్యా సాగర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి , గుండు రాజకుమార్ డా.యాకస్వామి , లాడే రమేశ్, రాచకొండ ప్రవీణ్ , రామచందర్ , శ్రీనివాస్ గౌడ్,వసంత్ యాదవ్, డయాన్ శ్రీనివాస్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బీసీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏటీఎం చోరీకి పాల్పడిన దుండగులు




కాజీపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం లోని డీజిల్ కాలనీ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం లో శుక్రవారం రాత్రి దొంగతనానికి ప్రయత్నించిన దుండగులు. ఈ దొంగతనానికి సంబంధించి కాజిపేట్ ఎస్ హెచ్ ఓ వై సుధాకర్ రెడ్డి వివరిస్తూ కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజిల్ కాలనీ ఎస్బిఐ ఏటీఎంలో గుర్తుతెలియని ఆగంతకులు దొంగతనానికి ప్రయత్నిస్తుండగా అదే సమయంలో కాజీపేట పోలీసులు నైట్ పెట్రోలింగ్ చేస్తుండగా సైరన్ మిన్న దుండగులు ఎక్కడ దొరుకు పారిపోవడం జరిగింది. ప్రాథమిక విచారణలో ఏటీఎం మెషిన్ పాక్షికంగా దెబ్బతిన్న ప్పటికీ (దొంగతనం) డబ్బు చోరీ కాలేదు అని ధ్రువీకరించబడింది. ఏటీఎంలో నగదు సురక్షితంగా ఉన్నది. కాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని ఆకతాయిలను పట్టుకోవడానికి ఫింగర్ ప్రింట్స్ మరియు టీం వారితో కలిసి ఒక బృందంగా ఏర్పడి చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించడం జరిగింది. త్వరలోనే ఏటీఎం దొంగతనానికి ప్రయత్నించిన వారిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయమై ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఈ ఏటీఎం నేయరానికి సంబంధించి ఏ విధమైన సమాచారం తెలిసినా 8712685008 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కాజీపేట ఇన్స్పెక్టర్ వయసు దాకర్ రెడ్డి తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.శనివారంజిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి-శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్సీడీ సర్వే నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని కోరారు. దీనికనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయం పరుచుకోవాలన్నారు. ఆసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆన్లైన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. టీబి భారత్ ముక్తి మూర్ఛ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్యూనైజేషన్ 100 శాతం ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధిగ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో నమోదైన కుష్టి వ్యాధి కేసులకు తగిన చికిత్సలు అందించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల దగ్గరి ఇంటి వారిని స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు చేసి వ్యాధులు విస్తరించకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించేముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ ఆదేశాలను తప్పక పాటిస్తామని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# బీసీ జేఏసీ బంద్ సక్సెస్

### మండల కేంద్రంలో మోటర్ బైక్ ర్యాలీ

### మండల వ్యాప్తంగా బంద్ ప్రశాంతం

### స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు






గణపురం, రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన బంద్ శనివారం గణపురం మండల వ్యాప్తంగా విజయవంతమైంది.బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణంగా బంద్ కొనసాగింది.బీసీ జేఏసీ బంద్ కు వివిధ కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. విద్యాసంస్థలు, పట్టణ వ్యాపారవేత్తలు బందుకు సంఘీభావం తెలిపారు. బంద్ ను పురస్కరించుకొని జేఏసీ ఆధ్వర్యంలో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ యాదవ్ మండల కన్వీనర్ బత్తిని శివ శంకర్ గౌడ్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ బిసి జేఏసీ జిల్లా యువజన నాయకులు పోశాల మహేష్ గౌడ్ జిల్లా ఓరుగంటి కృష్ణ గౌడ్ బీసీ సంఘం నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ గౌడ్ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్ ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చాడ కిష్ట సామి కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఇంజపెల్లి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రత్నం రవి డి.ఎస్.పి జిల్లా కార్యదర్శి కండె రవి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ముదిరాజ్ యువ నాయకులు బోళ్ళ శ్రీకాంత్ రజక సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల రాజు ఏ గోళం రమేష్ గౌడ్ కాంబత్తుల ప్రభాకర్ మైనార్టీ జిల్లా నాయకులు సైదు పాష మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య బొడిగ సుధాకర్ గౌడ్ డి.ఎస్.పి మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.





# కప్పాస్ కిసాన్ యాప్‌లో పత్తి అమ్మకాల కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య: పత్తి అమ్మకాలు కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రైతులు తమ పత్తి అమ్మకాలను కప్పాస్ యాప్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకుని స్లాట్ బుకింగ్ చేయాలని సూచించారు. కప్పాస్ యాప్ ద్వారా పత్తి మార్కెట్ విక్రయాల్లో పారదర్శకతను పెంపొందించడం, రైతులకు సరైన ధర అందించడం, మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు విక్రయించే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు రైతులు తమ ఆధార్ నంబర్, పంట వివరాలు, మరియు క్రాప్ బుకింగ్ వివరాలతో యాప్లో లాగిన్ కావాలన్నారు. యాప్లోని స్లాట్ బుకింగ్ ఆప్షన్ను ఎంచుకొని, పత్తి అమ్మకానికి కావలసిన తేదీ, కొనుగోలు కేంద్రం, గిన్నింగ్ మిల్, బేల్స్ సంఖ్య, మరియు అంచనా బరువు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వివరాలు సరిగ్గా నమోదు చేసిన తర్వాత, రైతు మొబైల్కి స్లాట్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ వస్తుందని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ లేకుండా మార్కెట్లో అమ్మకం చేయడం సాధ్యం కాదని తెలిపారు.రైతులు ముందుగా తమ మొబైల్ నంబర్ సరిగా ఉందో లేదో తనిఖీ చేయాలని,తప్పు మొబైల్ నంబర్ ఉన్న రైతులు, సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి ద్వారా ఫోన్ నంబర్ సవరణ చేయించుకోవాలన్నారు. ఫోన్ నంబర్ సరిగా లేకపోతే స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ రాదని, దాంతో పత్తి అమ్మకానికి అనుమతి ఉండదన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా తమ వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి యాప్ లో నమోదు చేసుకోవాలన్నారురిజిస్ట్రేషన్ సమయంలో అద్దె భూమి వివరాలు, పంట వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు.రిజిస్ట్రేషన్ చేయని కౌలు రైతులు ప్రభుత్వ గుర్తింపు మార్కెట్ కేంద్రాల్లో అమ్మకానికి అనుమతి పొందరన్నారు.యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయడం వల్ల మార్కెట్లో పారదర్శకత ఉంటుందన్నారు.రైతులు తమకు అనుకూలమైన తేదీ, కేంద్రం ఎంచుకోవచ్చున్నారు. ఎం ఎస్ పి ధరలు ప్రభుత్వం స్లాట్ బుకింగ్ ఆధారంగా అమలు చేస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ రికార్డులు భవిష్యత్ పథకాలు, బీమా ప్రయోజనాలకు ఉపయోగపడతాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీలు, ఏఈవో గ్రామస్థాయిలో రైతులకు యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ములుగులో బీసీ బంద్ సక్సెస్

### ఆందోళనలు చేపట్టిన పార్టీల నాయకులు

### బందోబస్తు చర్యలు చేపట్టిన పోలీసులు

ములుగు టౌన్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగ్ ప్రశాతంగా బంద్ పాటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం ప్రజా సంఘాల నాయకులందరూ కలిసి బంద్ లో పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి దుకాణాలు, విద్యాసంస్థలు బంద్ పాటించడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. కాంగ్రెస్పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. వీరికి సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.బలరాం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఒక దశలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్





నాయకులు సైతం ప్రధాన కూడలి వద్ద టైర్లు తగలబెట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు వారించారు. ఏటూరునాగారం, వెంకటాపురం, గోవిందరావుపేట మండల కేంద్రాల్లో సైతం అఖిలపక్షం నాయకులు ఆందోళన చేపట్టారు. బీసీలకు తప్పనిసరిగా రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ సురేష్, ఎస్సై వెంకటేశ్వర్ రావు తదితరులు బందోబస్తు నిర్వహించారు. ఆందోళన నేపథ్యంలో పలు వాహనాలు నిలిచిపోగా పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, నాయకులు నల్లెల్ల భరత్, పొడాల ఓంప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి భిక్షపతి, రాసమల్ల సురేందర్, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, బీజేపీ నాయకులు ఎస్.రవీంద్రాచారి, రాయంచు నాగరాజు, అల్లె శోభన్, కృష్ణాకర్ రావు, పాపిరెడ్డి ఏరువ, సీపీఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్, ఎండీ.అమ్జద్ పాషా, రాజు, సీపీఎం నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, రాజేందర్, గుండెబోయిన చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు ముంజాల భిక్షపతి, కలువల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.





# బీసీ బిడ్డల భావితరాల భవిష్యత్తుకు బాటలు వేద్దాం



### సంపూర్ణ బీసీ బంద్ నిర్వహించిన అఖిలపక్షం

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్

తాడ్వాయి అక్టోబర్ 18మేజర్ న్యూస్ సూర్య: మండలకేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిసి బంద్ విజయ వంతం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కృత నిశ్చయంతో ఉన్నారు.అసెంబ్లీలో బిల్లు తీర్మానం జీవో 9 జారి చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగింది.డిల్లీలో రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంట్ సాక్షిగా ధర్నా నిర్వహించారు. బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదం తెలిపవలసిన అవసరం ఉన్నది మనువాద అగ్రకుల బ్రాహ్మణీయ వ్యవస్థ అందుకు అడ్డు తగిలిన కారణంగా కోర్టులు 42% రిజర్వేషన్ బిల్లు పై స్టే విధించడం బాధాకరం బిసి సంఘాలు ఐక్యత గా పోరాడి సాధించు కోవలసిన బాధ్యత మన పై ఉన్నది దళిత బహుజన వర్గాలు ఎన్నో పోరాటాలు చేసిన సంగతి అందరికి తెలిసిందే స్వాతంత్ర్య సంగ్రామం చేసి బ్రిటిష్ వారిని పారద్రోలి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవ పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించు కున్నాం ఇప్పుడు బిసి సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించు కోవలసిన బాధ్యత మనపైన మన యువతరం పైన ఉన్నది అని సాధించు కున్నప్పుడే బిసి బిడ్డల భావితరాల భవిష్యత్తుకు బాటలు పడుతాయని బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు, జిల్లా యూత్ నాయకులు బొల్లు నాగేంద్ర కుమార్, మండల బ్లాక్ అద్యక్షులు ముజాఫర్, సీనియర్ నాయకురాలు ముంద్రాతి రాజశ్రీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, పబ్బోజు రవీంద్రా చారి,బీసీ సంఘం మం డల అధ్యక్షుడు భూషబోయిన రవికుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు బండారి చంద్రయ్య,బీసీ జాతీయ సంక్షే సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యువత, వివిధ కులసంఘాలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## బిసిల రాష్ట్ర బంద్ విజయవంతం

### మద్దతు తెలిపిన అన్ని పార్టీలు, కుల సంఘాలు , ప్రజా సంఘాలు,వర్తక వ్యాపార సంఘాలు

### బీసీ జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు,అక్టోబరు 18(సూర్య మేజర్ న్యూస్), :స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం నిర్వహించ బంద్కు అన్ని పార్టీలు, కుల సంఘాలు, బిసి సంఘాలు, ప్రజా సంఘాలు, వర్తక వ్యాపార సంఘాలు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేశారని అని బిసి జాక్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తాము బంద్ను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించామని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వం కల్పిస్తూ జారీచేసిన జిఒపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యా యమన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకమన్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తాము వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, యువజన నాయకులు, ప్రజా సంఘాలు వర్తక వ్యాపార సంఘాలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

### కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ , ఎస్ఐ 2 రాజన్ కుమార్

మల్హర్, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో భూపాలపల్లి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లు తెలిపారు. మండలంలోని యువత, ప్రజలు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం అనేది అన్ని దానాల్లోకెల్లా మహాదానమని పేర్కొన్నారు. ఆపద సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో ఎందరికో రక్తం అవసరముటుందని, అలాంటి వారికి రక్తం దానం చేయడం వారి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని అన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన బీఆర్ ఎస్ పార్టీ గ్రామకమిటి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలో కోట వాసు ఇటీవల ప్రమాద వశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ గ్రామకమిటి బాద్యులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 లు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ఇటీవల మృతి చెందిన కేశోజు లక్ష్మి కుటుంబ సభ్యులను పరమార్శించి 3000 లు ఆర్థిక సాయం అందజేశారు.అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన పెసరు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

## పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు గోపాల కృష్ణమూర్తి

టేకుమట్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: పాడి రైతులు పశుపోషకులు పశువులన్నిటికీ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశువైద్య శాఖ సహాయ సంచాలకులు గోపాలకృష్ణమూర్తి అన్నారు టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలోని నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలోని పాల్గొన్నారు, అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ నిర్వహిస్తున్న జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం దేశములో తెలంగాణ రాష్ట్రంలోని భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలలోని ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఈనెల 15 తేదీ నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు చేపట్టినామని, 3 నెలల వయసు దాటిన తెల్ల పశువులకు మరియు నల్ల పశువులన్నిటికీ ఉచిత గాలికుంటు వ్యాధి





నివారణ టీకాలు తప్పక వేసుకోవాలని కోరారు ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయించినట్లయితే పశువుల కాళ్లకు పుండ్లు కాకుండా మరియు నోట్లో పుండ్లు కాకుండా నిరోధించవచ్చునని రైతులందరూ సంవత్సరానికి రెండు మార్లు తప్పక ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం వేసుకోవాలని కోరారు, పంగిడిపల్లి గ్రామంలోని ఈరోజు జరిగిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో 250 తెల్ల మరియు నల్ల పశువులన్నిటికీ టీకాలు వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు జి వెంకన్న, వెంకట్రావుపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సలు వివేక్ కుమార్, టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉపకేంద్రం పశుసంపద సహాయకులు దాసరి శంకర్,గోపాల మిత్రులు కుమార్ రాజేందర్ పాడి రైతులు పశుపోషకులు సమ్మిరెడ్డి, కొమురయ్య, సారయ్య, రాజయ్య, రాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# ఏకశిల ఈ టెక్నోలో ముందస్తు దీపావళి వేడుకలు

### కాలుష్యరహిత దీపావళి మనందరి బాధ్యత

### దీపాలతో మొక్కలను పూజించిన విద్యార్థినిలు


### పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ

వర్ధన్నపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: కాలుష్యరహిత దీపావళిని జరుపుకోవడం మనందరి బాధ్యతని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శనివారం ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఐనవోలు, వర్ధన్నపేట గ్రామాలలో టపాసులతో పర్యావరణాన్ని కాలుష్యం చేయొద్దని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, స్థానికులకు మొక్కలు, మట్టి దీపపు ప్రమిదలు అందించారు. దీంతోపాటుగా పాఠశాలలో మొక్కలు నాటి దీపాలతో పూజించి వినూత్న కార్యక్రమం జరిపారు. పూలతో ప్రత్యేకంగా రూపొందించిన అలంకరణలో దీపాల ప్రదర్శన చేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడారు. దీపావళి అంటే టపాసులు కాల్చడం కాదని, ప్రస్తుతం యువత టపాసులను అధికంగా వినియోగిస్తుండటం వలన పర్యావరణం అధికంగా



కాలుష్యమవుతుందన్నారు. కాబట్టి దీపావళి వేడుకలు దీపాలతో జరుపుకునే సంస్కృతిని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యండి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








## జఫర్ గడ్ లో బీసీ బంద్ విజయవంతం




జఫర్ గడ్, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం మండలంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో విజయవంతమైంది. కాంగ్రెస్ బీఆర్ఎస్, బిజెపి, సిపిఐలతో పాటు పార్టీలు బంద్కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటల్లు స్వచ్ఛం



దంగా మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు బైక్ ర్యాలీ, నిర్వహించి విద్యాసంస్థలు మూసివేయించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు లేచి నివాళులర్పించారు బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల ఎల్లయ్య, కుల మోహన్ రావు, అన్నేబోయిన బిక్షపతి, , కోత్వాల్ కుమార్, జువారి రమేష్, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, ఇల్లందుల బాబు, శివరాజు ఉపాధ్యాయ యాకయ్య, పట్టపురి విజయ్, దాసు మంచాల అనిల్, మైదం విజయ్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా స్వాధీనం -ఒకరిపై కేసు నమోదు



మంగపేట, అక్టోబర్ 18, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన దీపావలి బాంబులను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఐ టివిఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కమలాపురంకి చెందిన తాటిపెల్లి రాజేందర్, చిలుకలూరి పేట నుంచి నుండి తక్కువ ధరకు దీపావళి బాంబులు కొనుగోలు చేసి జనావాసాల మధ్య గల తన ఇంటిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచగా నమ్మదగిన సమాచారంతో శుక్రవారం సాయంత్రం రైడ్ చేసి సుమారు 1,89,265/ రూపాయలు విలువ చేసే దీపావళి బాంబులను స్వాధీనం చేసుకొని తాటిపల్లి రాజేందర్ మీద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ టివిఆర్ సూరి మాట్లాడుతూ మండలంలో అనుమతి లేకుండా దీపావళి బాంబుల విక్రయాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్టేషన్ ఘనపూర్ లో బీసీ బంద్ ప్రశాంతం



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో వ్యాపార,వాణిజ్య,విద్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించగా శనివారం బంద్ ప్రశాంతంగా జరిగింది.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్,సీపీఎం,సీపీఐ నాయకులు పిఎం మోదీ డౌన్ డౌన్ అంటూ బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా వారి మధ్యలో ఘర్షణ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పోలీసులు వారి మధ్యలో ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా వారిని నిలువరించి రాస్తారోకో విరమింపచేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి నాయకులు కొలిపాక సతీష్, చింత ఎల్లయ్య, అంబటి కిషన్ రాజు,గట్టు రమేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్,నాయకులు చల్లా చందర్ రెడ్డి,కనకం గణేష్, పెసరు సారయ్య, ఒగ్గు రాజు,బంగ్లా శ్రీనివాస్, బీజేపీ మండలాధ్యక్షుడు సట్ల వెంకటరమణ నాయకులు బూర్ల విష్ణుమూర్తి, కొలనుపాక శరత్ కుమార్,రడపాక ప్రదీప్,ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్,గాదె శ్రీధర్,చాడా ఏలీయా,నలిమేల నాగరాజు, సీపీఎం,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన బంద్

**బంద్ కు మద్దతు పలికిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సీపీఎం నేతలు**

**జిల్లావ్యాప్తంగా పోలీసుల భారీ బందోబస్తు**

**ప్రధాన కూడళ్ల వద్ద పోలీసుల ముమ్మర గస్తీ**





ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) : రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు శనివారం రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిచ్చాయి. కాగా ఈ బందుకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం నేతలు సైతం బీసీ సంఘాలకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు ఈ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వ్యాపార వాణిజ్య సముదాయాలు మూసివేయాలంటూ పిలుపునిచ్చారు. కొన్ని గ్రామాల్లో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని తమ సంపూర్ణ మద్దతు పలికారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బందుకు మద్దతు పలకడంతో చాలామంది ప్రజలు అవాక్కవుతున్నారు. అధికారంలో ఉండి బందుకు మద్దతిస్తూ బీసీల ఓట్ల కోసం రాజకీయ నాటకాలు ఆడుతున్నారని రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసేది ఎవరంటూ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం సాగింది. ఏది ఏమైనా పోలీసుల బందోబస్తు మధ్య శనివారం బంద్ ప్రశాంతంగా ముగిసింది.





## బీసీ రిజర్వేషన్ల విషయములో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి



వర్ధన్నపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : బీసీ రిజర్వేషన్ల విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని ఎన్నికల ఇన్చార్జి చింతల యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం బీసీ బిల్లు కొరకు చేపట్టిన బంధు కార్యక్రమానికి వర్ధన్నపేట టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపి బందులో పాల్గొనడం జరిగింది. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, వాహనదారులు, స్వచ్ఛందంగా బందులో పాల్గొని సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, వైస్ ఎంపీపీ చొప్పరి సోమయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాలా.కుమారస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ సిల్వర్ కుమార, సీనియర్ నాయకులు తుమ్మల.యాకయ్యా,ఎంపీటీసీ గోదిషల. శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ ,పూజారి. రఘు, బాణోతు.శ్రీను, అంబటి. యెల్లాస్వామి ,కన్జర్ల రవీందర్,ఎండి రహీం, పొనుగోటి.చందర్ రావు,గజ్జెల.నవీన్, మన్నూరు సోము,భూక్య రామన్న,పిట్టల రాజు,మైస వీరేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**పసరా సిఐ దయాకర్, యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి**



తాడ్వాయి అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని పసర సిఐ దయాకర్,యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం వాహనాలలో పరిమీతికి మించి ప్రయాణించవద్దని వాహనదారులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ ప్రయాణం చేస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు.వాహనాలలో ప్రయాణికులు అసలు ప్రయాణం చేయొద్దని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,ఆ విధంగా ప్రయాణిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని వాహన యజమానులను హెచ్చరించారు.వాహోన యజమానులు తమ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెటిపిపిలో బీసీ జేఏసీ బంద్ కు సంఘీభావం

### మధ్యాహ్న భోజన సమయంలో ప్లకార్డులతో నిరసన



గణపురం రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీసీ జేఏసీ బంద్ లో భాగంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొండపాక బాల బ్రహ్మాచారి, పిల్లి అశోక్, సుమన్ కుమార్, అనిల్, దయాకర్, కుమార్, సమ్మయ్య,రాజేందర్,మూర్తి, సతీష్,శంకరయ్య తదితరుల ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కోర్టులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై ఇచ్చిన తీర్పును సమీక్షించి, బీసీలకు న్యాయం జరిగే విధంగా విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ వెంటనే కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## బీసీ బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

### మండల కేంద్రంలో బైక్ ర్యాలీ



కాటారం, అక్టోబర్ 18, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో శనివారం ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు బీసీ సంఘాల బంద్ కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నాయకులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సమ్మయ్య, చీమల సందీప్, కొట్టే ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ, నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధ ప్రక్రియలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జీవో విడుదల చేసిందని. బిల్లుని కేంద్రం లో బిజెపి ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేసి చట్టం మార్చాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. బీసీ సంఘాల మద్దతుతో కాటారం మండల కేంద్రంలో బంద్ విజయవంతమైందని తెలిపారు. అఖిలపక్ష బందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కామిడి వెంకట్ రెడ్డి, కొట్టే ప్రభాకర్, కుంభం రమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, కడారి విక్రమ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, సంతోషం దేవేందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ విజయవంతం





## ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ నేతలు

చిట్యాల, అక్టోబర్ 18 మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ చేపట్టిన బందు పిలుపులులో కాంగ్రెస్, బిజెపి, బి ఎస్ పి ఎంఆర్పి ఏఎస్ నాయకులు శనివారం పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలు వ్యాపార, వాణిజ్య బ్యాంకులు, పాఠశాలలను బంద్ చేయించారు. బస్సులు తిరగక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, ఆధ్వర్యంలో పార్టీల నాయకులతో ర్యాలీ చేపట్టి బిసి బందుకు మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర గవర్నర్ కు పంపి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. చట్టపరంగా హైకోర్టు ద్వారా రిజర్వేషన్ అంశాన్ని కోర్టుకు పోగా అక్కడ కూడా న్యాయం జరగలేదన్నారు. 42 శాతం రిజర్వేషన్ గవర్నర్ ఆమోదం పార్లమెంట్లో బిల్లు రాజ్యాంగ సవరణ కావాలంటే ప్రజా పోరాటాల ద్వారా సాధించు కోగలుగుతామన్నారు. తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమం అన్ని బీసీ కులాల ప్రజలు రోడ్లెక్కితే కచ్చితంగా 9 షెడ్యూల్లో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మీద మనమందరం కలిసి ఒత్తిడి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సత్యనారాయణ, కాం గ్రెస్, బిజెపి నాయకులు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, చిలకల రాయకోమురు, బుర్ర శ్రీనివాస్, తడక కుమార్, అల్లగొండ కుమార్, సిరిపురం కుమారస్వామి, చిలుముల రాజమౌళి గుండా సురేష్, చెక్క నర్సయ్య, మైదం శ్రీకాంత్, రాయని శ్రీనివాస్, చింతల రాజేందర్, అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా మండల నాయకులు నేరెళ్ల ఓదెలు, దొడ్డే శంకర్, బిఎస్పి నాయకులు శీలపాక నాగరాజు, పుల్ల అశోక్, గడ్డం సదానందం ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎం. ఎల్.సి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డా. బండా ప్రకాష్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్ని ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, శివుని పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ప్రధాన కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ బండా ప్రకాష్ ముదిరాజ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిత్య కృషివలుడు నిరంతర శ్రమ జీవి అని అన్నారు. ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసే కృషివలుడని ఆయన పుట్టిన రోజు సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణి చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు పిట్టల



అనిల్,సభ్యులు నీల శివ లింగం ముదిరాజ్, దారం నాగరాజ్ ముదిరాజ్, అంగన్ వాడి టీచర్లు సునీత,రాణి, ఆయా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

- బంద్ కు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్న అన్ని పార్టీలు
- 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేసే వరకు స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు
- బీజేపీ నాయకులు కేంద్రాన్ని ఒప్పించాలి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కత్తి రమేష్










కమలాపూర్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ కు పిలుపునిచ్చింది. ఈ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇస్తూ బంద్ ను విజయవంతం చేయాలని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. దీంతో కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను షెడ్యూల్ 9 లో చేర్చి బీసీ లకు న్యాయం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్రం సహకరించాలని, న్యాయస్థానాలు అనుకూలంగా తీర్పు ఇవ్వాలని కోరారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బంద్ లో పాల్గొనడం సంతోషమేనని కానీ పార్లమెంట్,అసెంబ్లీ లో చట్టాలు చేయాల్సిన రెండు పార్టీలు రోడ్డు పై బైఠాయించడం విడ్డూరమని మాజీ సర్పంచ్ పోరండ్ల రమేష్ విమర్శించారు. ఆ రెండు పార్టీల్లో ఉండే బీసీ నాయకులు ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు లభించేదాక బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ ల ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని,వారి న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించడం కోసం అవసరమైతే రైల్ రోకో చేపడుతామని ఎమ్మెస్ పి జిల్లా నాయకులు సంపత్ మాదిగ హెచ్చరించారు. రాష్ట్రం ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని బీసీ ల 42 శాతం రిజర్వేషన్ ల కోసం అసెంబ్లీ లో బిల్లు చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత గవర్నర్ ఇవ్వలేదని బిల్లు ను పెండింగ్ లోనే పెట్టారని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ మండిపడ్డారు. బీసీ లకు బీజేపీ ప్రభుత్వమే అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. బీసీ లపై బీజేపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని తెలంగాణలో బీజేపీ పార్టీ బంద్ కి సంఘీభావం తెలుపుతూ పార్లమెంట్ లో చట్టం చేయడానికి ముందుకు రావడం లేదని సీపీఐ మండల కార్యదర్శి ఓదెలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీసీ ల పట్ల ప్రేమ ఉంటే పార్లమెంట్ లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ మానవహారం,రాస్తారోకో



లింగాలఘణపురం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు నరసింహులు (శివకుమార్) , జనగామ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపాల ఆంజనేయులు ఆధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాలు ఈ రోజు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తల తో కలిసి నెల్లుట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని ధర్నా రాస్తారోకో చేసి, వాణిజ్య సముదయాలను ముయించి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ సంపూర్ణం




లింగాలఘణపురం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపూర్ మండల కేంద్రంలో బీసీలకు విద్య ,ఉద్యోగ,రాజకీయా,లలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లను మరియు వ్యాపార వాణిజ్య దుకాణలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ గవ్వల మల్లేష్ ,మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎదునూరి వీరన్న, మాజీ దిశా మెంబెర్ ఉడుగుల భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కేమిడి వెంకటేష్, ఎడ్ల రాజు, రవీందర్ రెడ్డి, బోయిని యాకన్నా, సత్యనారాయణ, రవి,ఎడ్ల ఆంజ నేయులు, శ్రీధరరెడ్డి, జంపి, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

## ట్రస్మా జోన్ అధ్యక్షులుగా జోగు డాంగయ్య



కేసముద్రం,అక్టోబర్ 18: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రస్మా) కేసముద్రం జోన్ (కేసముద్రం, ఇనుగుర్తి, గూడూరు మండలాలు) అధ్యక్షులుగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని లాల్ బహదూర్ స్కూల్ కరస్పాండెంట్ జోగు డాంగయ్య ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన జోన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య, కోశాధికారిగా గోవిందాపురంలోని గౌతం కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ మేకల యాకయ్య లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్స రాలు పదవిలో కొనసాగు తుందన్నారు. ఈ కార్య క్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పింగిలి శ్రీనివాస్,రాయిలి కోటీశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రులచే ప్రశంసలు అందుకున్న బాలకృష్ణ



ఆత్మకూరు అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య) : వృద్ధురాలు పోగొట్టుకున్న డబ్బులను పోలీసులకు అందజేసి తిరిగి వృద్ధురాలికి చేరేలా చేసి మానవత్వాన్ని చూపిన బూర బాలకృష్ణను బాల్య మిత్రులు ప్రశంసల జల్లులు కురిపించారు. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర బాలకృష్ణ రెండు రోజుల క్రితం బస్టాండ్ వద్ద కటక్షపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ముత్యాల రాజమ్మ డబ్బులు పోగొట్టుకోగా బాలకృష్ణకు దొరికాయి . అయితే బాలకృష్ణ మానవత్వాన్ని చాటుకుని దొరికిన డబ్బును స్థానికపోలీస్ స్టేషన్లో సీఐ సంతోష్ కి అందజేశారు. వారు డబ్బులు పోగొట్టుకున్న రాజమ్మా ను వెతికి డబ్బులు అందజేశారు. దీంతో పోలీసులచే శభాష్ అనిపించుకున్న బాలకృష్ణ. పత్రికలో కథనాలు రావడంతో బాలకృష్ణ చిన్ననాటి మిత్రులంతా కలిసి బాలకృష్ణను సన్మానించి ప్రశంసలతో ముంచారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల రాజు, వంగాల భగవాన్ రెడ్డి,తోట దేవేందర్,బరుపట్ల సముద్రాల సురేష్, రామకృష్ణ, రాజకుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపిలకు బిసి

# బందులో పాల్గొనే అర్హత లేదు

- కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రెండు బీసీలను మోసం చేస్తున్నవి
- కాంగ్రెస్ ,బిజెపి రెండు జాతీయ పార్టీల వల్లనే బీసీ లకు రిజర్వేషన్ అందడం లేదు
- నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ



నర్సంపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి నేటి బీసీ బందు కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటు, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఈ రెండు పార్టీలు రాజీనామా చేయాలి.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను రాజకీయ ,విద్య, ఉద్యోగాలలో అవకాశం కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి నేడు వాటిని అమలు చేయడానికి చిశుద్ధి లేకుండా బీసీల పైన కపట ప్రేమను చూపిస్తూన్నవి కోర్టులలో చెల్లని రాజ్యాంగ విరుద్ధమైన జీవోలను ,ఆర్డినెన్స్ లను, బిల్లులను తీసుకువచ్చి బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ద్వారా చేయాల్సిన కులగనను, అశాస్త్రీయంగా రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ద్వారా చేపట్టి దానిని పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా, కాలయాపన చేసి బీసీలకు రిజర్వేషన్లు అందకుండా కుట్ర చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన బిల్లులను ఆర్డినెన్స్లను గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగానే కుట్రపూరితంగా జీవో 9 ని తీసుకువచ్చి రిజర్వేషన్ ప్రక్రియకు ఆటంకం కలిగించింది కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ల ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం హడావుడిగా రిజర్వేషన్ ప్రక్రియను చేసి బీసీల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గత 70 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్ లో చట్టం చేయకుండా ,9 వ షెడ్యూల్లో బీసీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రిజర్వేషన్ లను కల్పించకుండా మోకాల అడ్డుతున్న పార్టీలు అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ లకు మద్దతు తెలిపి గవర్నర్ వద్ద, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్,బిల్లులను క్లియర్ చేయకుండా రిజర్వేషన్లను అడ్డుకోవడంలో



ప్రధాన పాత్ర పోషిస్తున్న మరో జాతీయ పార్టీ బిజెపి. రాజకీయ ,విద్య ,ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లభించే వరకు బిఆర్ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుంది.తెలంగాణ బీసీ సమాజం రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలకు పాల్గొనే అర్హత లేదు. 42 శాతం బీసీల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీలు తిరుగుబాటు చేయాలి .ఈ రెండు ప్రభుత్వాల మెడలు వంచాలి.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ,ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా పార్లమెంట్లో బీసీల కోసం చట్టం తీసుకురావాలి రిజర్వేషన్ కల్పించాలి.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు, రూరల్ పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు , మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు, బీ.ఆర్.టీ.యూ. జిల్లా అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు ,పట్టణ పార్టీ బాధ్యులు, రూరల్ పార్టీ బాధ్యులు అనుబంధ సంఘాల బాధ్యులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## బీసీ బంద్ విజయవంతం

- బంద్ కు మద్దతు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్న అన్ని పార్టీలు
- 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేసే వరకు స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు
- బీజేపీ నాయకులు కేంద్రాన్ని ఒప్పించాలి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు





కొడకండ్ల,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ కు పిలుపునిచ్చింది. ఈ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇస్తూ బంద్ ను విజయవంతం చేయాలని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. దీంతో కొడకండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాము,రామోజీ, రవీందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను షెడ్యూల్ 9 లో చేర్చి బీసీ లకు న్యాయం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్రం సహకరించాలని, న్యాయస్థానాలు అనుకూలంగా తీర్పు ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు బంద్ లో పాల్గొనడం సంతోషమేనని కానీ పార్లమెంట్,అసెంబ్లీ లో చట్టాలు చేయాల్సిన రెండు పార్టీలు రోడ్డు పై బైఠాయించడం విడ్డూరమని మాజీ సర్పంచ్ లు విమర్శించారు. ఆ రెండు పార్టీల్లో ఉండే బీసీ నాయకులు ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు లభించేదాక కాంగ్రెస్,బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ ల ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని,వారి న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించడం కోసం అవసరమైతే రైల్ రోకో చేపడుతామని నాయకులు హెచ్చరించారు. రాష్ట్రం ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని బీసీ ల 42 శాతం రిజర్వేషన్ ల కోసం అసెంబ్లీ లో బిల్లు చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత గవర్నర్ ఇవ్వలేదని బిల్లు ను పెండింగ్ లోనే పెట్టారని కొడకండ్ల,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాము, పట్టణ పార్టీ అధ్యక్షులు రవీందర్ మండిపడ్డారు. బీసీ లకు బీజేపీ ప్రభుత్వమే అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. బీసీ లపై బీజేపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని తెలంగాణలో బీజేపీ పార్టీ బంద్ కి సంఘీభావం తెలుపుతూ పార్లమెంట్ లో చట్టం చేయడానికి ముందుకు రావడం లేదని మండల కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీసీ ల పట్ల ప్రేమ ఉంటే పార్లమెంట్ లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ పై సర్కారుకు చిత్తశుద్ధి లేదు

## - డోర్నకల్ బిసి సంఘాలు

డోర్నకల్ అక్టోబర్18: మేజర్ న్యూస్ (సూర్య) బిసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ఫర్ జస్టిస్ బంద్ లో భాగంగా బిసిల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు బీసీ బంద్లో పాల్గొనలని పార్టీ ఆదేశించడంతో, ఈరోజు డోర్నకల్ మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులతో కలిసి బిఆర్ఎస్ శ్రేణులు శాంతియుతంగా బంద్ నిర్వహించడం జరిగింది అనంతరం జాతీయ రహదారి పై రాస్తారోకో చేయడం చేశారు వ్యాపార,వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ సంస్థలు బంద్ చేయించి ఇప్పటికైనా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ మరియు బీజేపీ బీసీలకు చేసిన వాగ్దానాలు మాటలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ





రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కాలయాపన చేస్తూ బీసీ ప్రజలను మోసం చేస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 తెలంగాణ బీసీ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టింది. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ,సోనియాగాంధీ,ప్రియాంక గాంధీ తెలంగాణకు వచ్చి ప్రసంగించడం కాదు నిజమైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీల కోసం బిల్లు ప్రవేశపెట్టాలి, పోరాటం చేయాలి.లేకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలు, తెలంగాణ ప్రజలు ఈ రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్,సీనియర్ నాయకులు పాండు నాయక్,డోర్నకల్ మండలం సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు బోయినపల్లి వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షులు రవిగౌడ్ పాల్గొన్నారు

# వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యుల

# అరుదైన హృదయ శస్త్రచికిత్స విజయవంతం




వరంగల్ ,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ మెడికోవర్ హాస్పిటల్స్ వైద్య బృందం మరోసారి వైద్య రంగంలో విశేష విజయాన్ని సాధించింది. పర్వతగిరి ప్రాంతానికి చెందిన 54 ఏళ్ల మహిళ ప్రాణాలను రక్షిస్తూ అత్యంత క్లిష్టమైన కరోనరీ ఆర్టరీ అన్యూరిజం శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రోగికి 2023లో కరోనరీ ఆర్టరీ స్టెంటింగ్ జరిగింది. అదనంగా, ఆమె రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో డాక్టర్ సంతోష్ మొదాని, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, కరోనరీ యాంజియోగ్రఫీ నిర్వహించారు. పరీక్షలో స్టెంట్ ఉన్న ప్రాంతంలో ఆర్టరీ గోడ బలహీనపడి పొంగిపోవడం అంటే కరోనరీ ఆర్టరీ అన్యూరిజం అనే అరుదైన పరిస్థితి గుర్తించారు. ఇది స్టెంటింగ్ తర్వాత చాలా అరుదుగా కనిపించే పరిస్థితి. దాదాపు వెయ్యిలో ఒక కేసు మాత్రమే ఇలా జరుగుతుందని డాక్టర్ సంతోష్ మొదాని తెలిపారు. రోగికి ఉన్న రుమటాయిడ్ వ్యాధి కారణంగా రక్తనాళాలు బలహీనపడి పరిస్థితి మరింత క్లిష్టమైంది," అని ఆయన చెప్పారు.రోగి ప్రాణాలను కాపాడటానికి తక్షణ శస్త్రచికిత్స అవసరమై, డాక్టర్ రవికిరణ్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్, నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అన్యూరిజం భాగాన్ని తొలగించి, రోగి స్వంత రక్తనాళాలతో కరోనరీ బైపాస్ గ్రాఫ్టింగ్ చేశారు. శస్త్రచికిత్సకు అత్యంత సాంకేతిక నైపుణ్యం అవసరం. ఇది వరంగల్ జిల్లాలో మొదటిసారి విజయవంతంగా జరిగిన కేసుగా నిలిచింది. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకుని సాధారణ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. విజయవంతమైన శస్త్రచికిత్సలో డాక్టర్. వసు ప్రకాశ్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ తో పాటు సెంటర్ హెడ్ నమ్రత , మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా తదితరు పాల్గొన్నారు.

# బీసీ బందు విజయవంతం

## - దేశగాని హరగోపాల్ గౌడ్ ఎన్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు

కొడకండ్ల,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు సామాజిక ఆర్థిక, విద్య ,ఉపాధి రాజకీయ , రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో టిఆర్ఎస్ , బిజెపి పార్టీ లోకాయిక ఒప్పందాలతో 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు వాళ్ల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ పాలకుర్తి నియోజకవర్గం లో వ్యాపార సంస్థలను విద్యాసంస్థలను రవాణా సంస్థను విజయవంతంగా బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు దేశగాని హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కానీ దేశంలో బీసీలే అత్యధికంగా ఉన్నారు. రాష్ట్రాల్లో దేశాల్లో పార్టీలు అధికారంలోకి రావడానికి బీసీలే ముఖ్య భూమిక పోషిస్తున్నారు. బీసీల ఓట్లే అత్యధికంగా ఉన్నాయి కావున వాళ్ళ జనాభా ప్రకారం తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు తోడ్పడాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన తెలంగాణలోని బిజెపి పార్టీకి సంబంధించిన ఎంపీల నివాసాలను ముట్టడిస్తాం , అప్పటికి స్పందించకపోతే ఢిల్లీని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ బీసీ 42 శాతం రిజర్వేషన్ కు ఎవరు అడ్డుపడ్డ ఊరుకునే ప్రసక్తి లేదు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐ మిస్ యు ఐ నాయకులు కోల నరేష్ గౌడ్, ననుబాల ప్రశాంతి యాదవ్ గిరగాని కార్తీక్ గౌడ్, కునుసోత్ యాకన్న నాయక్, జస్వంత్, ఐల హర్షిత్, పాల్గొన్నారు



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్

## - కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి విఫలం

## - బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి





ఆత్మకూరు అక్టోబరు 18 మేజర్ న్యూస్ (సూర్య): బిఆర్ఎస్‌పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ పిలుపు మేరకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆత్మకూరు మండల కేంద్రంలో బంధులో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో బి సి లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గవర్నర్ దగ్గర బిల్లు పెండింగులో ఉండగా అసెంబ్లీలో తీర్మానం చెల్లదని తెలిసి కూడా జి ఓ.నం.9 తీసి బి సి.లను మోసం చేయడానికి కోర్టు కెక్కిందని దుయ్యబట్టారు.దమ్ముంటే పార్లమెంట్ లో ఎన్ డి ఏ కూటమితో ఇండియా కూటమి కొట్లాడి బిల్లు చేసేలా ఒత్తిడి తీసుకు రావాలని మా బి సి.లకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేవరకు పోరాటం అగదన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు ఆత్మకూరు మాజీ సర్పంచ్ వంగాల భగవాన్ రెడ్డి తిరుమలగిరి మాజీ సర్పంచ్ రంపీసా మనోహర్ మండల కో ఆప్షన్ మెంబర్ లి ఎండి.అంకూస్‌లి ఏ ఎం సి మాజీ డైరెక్టర్ బాషబోయిన పైడి మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి ఆత్మకూరు టౌన్ అధ్యక్ష,కార్యదర్శిలు పాపని రవీందర్, రేవూరి సుధాకర్ రెడ్డి తిరుమలగిరి అధ్యక్ష,కార్యదర్శిలు బూర సాంబయ్య, ఇర్సడ్ల కుమారస్వామి పొగాకుల సంతోష్, ,నత్తి రవి, రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమి పూజ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 18 : మండలంలో ఆదివాసీ పోరాట హక్కుల సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసి ఆరాధ్యుడైన కొమరం భీమ్ విగ్రహాలను స్థాపించేందుకు మిరియాల పెంట, కంబాలపల్లి గ్రామాలలో శనివారం తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల శివకుమార్ అధ్యక్షతన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం మట్టితవ్వి పూలు,పసుపు,కుంకుమ జల్లి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు,చట్టాలపై చైతన్యవంతం చేయటానికి గ్రామాల్లో ఆదివాసి ప్రజలందరూ కూడా పార్టీల కతీతంగా ఆదివాసి మహిళలు, విద్యార్థులు,యువకులు,ప్రజలందరూ కూడా ఐక్యంగా నిలబడి కంబాలపల్లి మిర్యాల పెంట గ్రామాల్లో కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయుటకు అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,మండల నాయకులు అలెం కృష్ణ,మూల మధుకర్ రెడ్డి,చీమల గోపాల్,బొల్లి మన్సూర్,వాసవి నాగేశ్వర రావు, నరేష్,కాంతారావు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

- ఆత్మకూరులో బంద్ సంపూర్ణం!
- బంద్ లో పాల్గోన్న బిజెపి, అఖిలపక్షం,ప్రజా సంఘాల నాయకులు!
- రేవంత్ సర్కార్ అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం!
- 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించం!
- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్!






**ఆత్మకూరు అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):** బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ పర్ జస్టిస్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా త విజయవంత మయింది. ఉదయం 7 గంటల నుంచే ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందము లతోపాటు అఖిలపక్ష నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్ లో పాల్గోని దుకాణాలు,వర్తక వాణిజ్య సముదాయాలు,స్కూళ్లు, కాలేజీలు,బ్యాంకులు, పెట్రోల్ బంక్ లు మూసి వేయించారు.అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులతో కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఉప్పు గల్లా శ్రీకాంత్ రెడ్డి,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని గవర్నర్ వద్దకు పంపిన సవరణ బిల్లులు పెండింగ్లో ఉండగానే జీవో నెంబర్ 9 తీసుకొచ్చారని ఫలితంగా హైకోర్టు జీవోను కొట్టివేసిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు.సీఐ ఆర్ .సంతోష్ కుమార్ ఎస్సై పి .తిరుపతి పోలీస్ బందోబస్తు నిర్వహించి బంద్ లో పాల్గోన్న నాయకులకు, వ్యాపారులకు ప్రజలకు శాంతియుతంగా బంద్ ను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు అర్షం సుధాకర్ మాదిగ,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్,ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి తదితరులు పాల్గోన్నారు.

# బీసీ రిజర్వేషన్స్ వెంటనే అమలు చేయాలి

- బీసీలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు..
- ఉద్యమాలతోనే బీసీల 42 శాతం బిల్లు సాధ్యం
- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ
- బీసీ బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి
- సమ్మిగౌడ్ చిలువేరు



కేసముద్రం,అక్టోబర్ 18: బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబా దులోని బాగ్ లింగంపల్లి లో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటు న్నారని అన్నారు.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు.రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్య మాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిడ్డలు 60 శాతం పైబడి ఉండి కూడా గత కొన్ని దశాబ్దాలుగా సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా అన్ని అంశాలలో అణిచివేయబడుతున్న బీసీ వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు.పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు మనకు శాశ్వతం కాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని, మనము అడిగే 42 శాతం రిజర్వేషన్ న్యాయ పరమైన, రాజ్యాంగంలో పొందుపరిచబడిన విషయమని అన్నారు.78 ఏండ్ల స్వతంత్ర భారతం లో 60 శాతం పైబడి ఉన్న బీసీ బిడ్డలు ఇంకా అరువులు జాసి అడుక్కునే పరిస్థితి రావడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కూడా మచ్చ అని అన్నారు. బీసీ ల రాజ్యాధి కారంతోనే దేశంలో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని సమ్మి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జీఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మా, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సిఐటియు నాయకులు జి.నరేష్, వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.




## ప్యాడులు పెన్నులు పెన్సిల్‌ల పంపిణీ



నలుగురు అక్టోబర్ 18 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని శ్రీరామగిరిఎంపీయుపిఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భాగ్యమ్మతన కుమారుడుప్రేమ్ భరత్ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగాశనివారం తన కుమారుడి జ్ఞాపకార్థంగాపాఠశాలలోని విద్యార్థులకు సుమారు 4000 రూపాయల విలువ గల పరీక్షసామాగ్రి ఫ్యాడులు పెన్నులు పెన్సిల్లుపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్, మాధురి పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నిరసనలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 18 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో,బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్‌కు మద్దతుగా ఇల్లందు-మహబూబాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార,వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్,తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ,నాయిని శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, రామారావు, కురియాల చంద్రయ్య,ఆకుల వెంకటేశ్వర్లు,నామ బాబు రావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి, క్రాంతి,రేపాకుల వెంకన్న,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,రామకోటి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో బీసీ బంద్ విజయవంతం



కాజీపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంకు నర్సింగ్ మాట్లాడుతూ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేశారని ఏడాదిలో 20వేల కోట్ల నిధులు కేటాయిస్తామని 42 శాతం రిజర్వేషన్లు అని అన్నారు దానికి అతిలేదు గతి లేకుండా అయింది. బిసి రిజర్వేషన్ల పేరుతో ఆర్డినెన్సు జీవోలు కోర్టులు ఢిల్లీలో ధర్నాలు పేరుతో బిసి సమాజాన్ని కాంగ్రెస్ మోసం చేస్తోంది బీసీలుగా మేము ఇకపై స్థానిక సంస్థలు తో పాటు చట్టసభలోను రిజర్వేషన్ల కోసం కొట్లాడుతామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో గ్యారెంటీ ల పేరుతో గారడీ చేసిందని, అంబేద్కర్ స్ఫూర్తితో గాంధీజీ శాంతి మార్గంలో బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు ద్వారా బీసీ సమాజాన్ని అడ్డుకోలేరని, మరో తెలంగాణ ఉద్యమంలో బీసీల పోరాటం ఉండబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు అడ్డుగా ఉందని కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేస్తుందని మోసం చేస్తోంది బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ కి లేదు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 62 శాతం రిజర్వేషన్లకు తెలంగాణ బీసీ బందుకు మద్దతుగా సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖాజీపేట చౌరస్తా బాపూజీ నగర్ డీజిల్ కాలనీ సోమిడి ఫాతిమా నగర్ మార్గాల మీదుగా బైక్ ర్యాలీని నిర్వహిస్తూ బిసి బందుకు సంపూర్ణ మద్దతును తెలపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్, సిరిమల్లె దశరథం, సుంచు కృష్ణ, తేలుసారంగపాణి, బసవ యాదగిరి, డీజిల్ కాలనీ టిఆర్ఎస్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, పాలడుగుల శివ, రంజిత్, కోటిలింగం, దువ్వ నరేష్, తోట నగేష్, రాబర్ట్, రేవంత్, మైలారం శంకర్, మెహమూద్, బండి చందర్, పాము రాకేష్, పడదల శేఖర్ (బాచి), రామస్వామి, సుబ్బు, బిక్షపతి, రాజేందర్, శ్రీను, హుస్సేన్ భాయ్, చారి, రాకేష్, పావని పాల్గొన్నారు.

# పోలీస్ సేవల పట్ల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలి

- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- కేసముద్రం సర్కిల్, కేసముద్రం ,ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ



కేసముద్రం,అక్టోబర్ 18: ప్రజలను కలిసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం కేసముద్రం సర్కిల్, కేసముద్రం, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సందర్శించారు.ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన కేసముద్రం సర్కిల్, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు, ప్రజలతో సంబంధాలపై సమీక్ష చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ..విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్శన లో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారా యణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ బంద్ విజయవంతం

## - బంద్‌కు మద్దతు తెలిపిన అఖిలపక్ష పార్టీలు

బచ్చన్నపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ కు పిలుపునిచ్చింది. ఈ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇస్తూ బంద్ ను విజయవంతం చేయాలని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. దీంతో బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హరిబాబు గౌడ్ ,మహమ్మద్ మసూద్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను షెడ్యూల్ 9 లో చేర్చి బీసీ లకు న్యాయం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్రం సహకరించాలని, న్యాయస్థానాలు అనుకూలంగా తీర్పు ఇవ్వాలని కోరారు. పార్లమెంట్,అసెంబ్లీ లో చట్టాలు చేయాల్సిన బీజేపీ పార్టీలు రోడ్డు పై బైఠాయించడం విడ్డూరమని విమర్శించారు. పార్టీల్లో ఉండే బీసీ నాయకులు ప్రస్తుతం ఆలోచనలో పడ్డారని బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు లభించేదాక కాంగ్రెస్, పోరాటం చేస్తుందన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ ల డిమాండ్ ను పరిష్కరించాలాని డిమాండ్ చేశారు . రాష్ట్రం ప్రభుత్వం బీసీల పక్షపాతి అని బీసీ ల 42 శాతం రిజర్వేషన్ ల కోసం అసెంబ్లీ లో బిల్లు చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత గవర్నర్ ఇవ్వలేదని బిల్లు ను పెండింగ్ లోనే పెట్టారని మండిపడ్డారు. బీసీ లకు బీజేపీ ప్రభుత్వమే అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. బీసీ లపై బీజేపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని తెలంగాణలో బీజేపీ పార్టీ బంద్ కి సంఘీభావం తెలుపుతూ పార్లమెంట్ లో చట్టం చేయడానికి ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీసీ ల పట్ల ప్రేమ ఉంటే పార్లమెంట్ లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగిటి విద్యానాథ్, నల్లగొని బాలకిషన్ గౌడ్, నల్ల నాగుల వెంకట చారి, దిడిగా రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్వాల నరసింహరావు, పైసా రాజశేఖర్, అలవాల రాజు, కాంగ్రెస్ యువ నాయకులు బందరం క్రాంతి కుమార్, జిల్లా సందీప్, గంధ మల్ల కిష్టయ్య, దత్రపు నరేష్, గుర్రం బాలరాజ్, మేకల రాజు, దాచేపల్లి నర్సింగరావు, మాసాపేట రవీందర్ రెడ్డి, చెప్పాల మల్లయ్య, విజయ భాస్కర్, పాల్గొన్నారు.




# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



భీమదేవరపల్లి, అక్టోబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల మధుకర్ (36) ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక వేదనకు గురై, ఈ నెల 5న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తీవ్రమైన అనారోగ్యంతో మధుకర్‌ను బంధువులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న మధుకర్ ఆరోగ్యం క్షీణించడంతో శనివారం మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ పోలీసులు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 18: తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ కె. ఆదినారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కజొన్న పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని,నాణ్యత ప్రమాణాలు అనుసరించి మొక్కజొన్నలను ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని తెలిపారు.అలాగే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పంట ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.అంతే కాదు రైతులు దళారుల మాయలో పడకుండా కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేగళ్ల సురేందర్,తుడుం రాజేష్,గట్ల అనుష, రేగళ్ల గణేష్, వెంకటేష్,రైతులు సత్యం,వెంకన్న,అజయ్,రమేష్ పాల్గొన్నారు.

# అ' పూర్వ' సమ్మేళనం



భీమదేవరపల్లి, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000– 2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. సుమారు 25 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాల రోజులను స్మరించుకుంటూ పూర్వ విద్యార్థులు సంతోషంగా కలుసుకున్నారు. ఒకరిని ఒకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా, ఆహ్లాదంగా గడిపారు. గురువులు బోధించిన విద్యను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయులు తిరుపతయ్య, సోమలింగం, నర్సయ్య, అజయ్, ఎల్లయ్య, చంద్రమౌళి, రమేష్, మొగిలి, అటెండర్ పోచయ్యలను ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మృతి చెందిన ఉపాధ్యాయులు, సహ విద్యార్థుల స్మృతులకూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు సిద్ధమల్ల అశోక్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

- బంద్ కు అన్ని రాజకీయ పార్టీల మద్దతు
- స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న వ్యాపార,వాణిజ్య సంఘాలు
- (కేజీకేఎస్) గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన గౌడ సంఘం నాయకులు



దంతాలపల్లి,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం దంతాలపల్లి మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ కు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి,గౌడ సంఘం నాయకులు ధర్నా,ర్యాలీలో పాల్గొన్నారు. బీసీ జేఏసీ బందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బందులో పాల్గొనాలని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపుమేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బందులో పాల్గొన్నారు. అటు బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ధర్నా లో పాల్గొన్నారు.(కేజీకెఎస్) గౌడ సంఘం మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గౌడ సంఘం నాయకులు బంద్ లో పాల్గొన్నారు. బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామాల నుండి ప్రజలు ఎవరు రాకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. విద్యా,వ్యాపార,వాణిజ్య సంఘాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని



మద్దతు తెలిపాయి.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను షెడ్యూల్ 9 లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని,ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు.రాష్ట్రం ప్రభుత్వం బీసీల పక్షపాతి అని బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత గవర్నర్ ఇవ్వలేదని బిల్లును పెండింగ్ లోనే పెట్టారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్,గురుపాల్ రెడ్డి,పడిదం లింగన్న, శ్రీనివాస్ రెడ్డి,నెమ్మది యాకయ్య,కొమ్మినేని సతీష్,దుండి వెంకటేశ్వర్లు,ఆవుల సురేష్,బొడ్డుపల్లి వెంకన్న, బుచ్చయ్య,బీసీ సంఘ నాయకులు ఊడుగుల ఐలేష్,గౌడ సంఘం నాయకులు గుండ్ల యాకయ్య,గుండగాని లింగయ్య,గండి వెంకట నారాయణ, పొడిశెట్టి భాస్కర్,కారుపోతుల జంపన్న, కొత్త కొమురెల్లి, బుర్ర శీను, దేశగాని అశోక్, మల్లం బిక్షం,మల్లం శ్రీను పాల్గొన్నారు.



# అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ సంపూర్ణం



నెల్లికుదురు అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) బీసీ సంఘాలపిలుపు మేరకుఅఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బీసీబంద్ శనివారం విజయవంతంగా కొనసాగింది.మండల కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకె అఖిలపక్షాల నాయకులు ప్రజా సంఘాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని ధర్నా నిర్వహించి,స్వతహాగా భారత్ బంద్ లో వ్యాపార స్తులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో బీసీలకు విద్య ,ఉద్యోగ, రాజకీయా లలో రిజర్వేషన్ కల్పించాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లను మరియు వ్యాపార వాణిజ్య దుకాణలు బంద్ చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ సాధనకై ఎన్నో ఉద్యమాలు చేపట్టిన అనంతరం తెలంగాణ వచ్చిందని అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కోసం మరో ఉద్యమం చేపట్టాల్సి వచ్చిన వెనుకాడేది లేదని అన్నారు.ఈ భారత్ బంద్ లో అధికార పార్టీలు ప్రతిపక్షాలు,ప్రజా సంఘాలుఅందరూమద్దతు తెలపడంతో ప్రజలుఏ నాయకుడి వెంట నడవాలో అర్థం గాని స్థితిలో ఉన్నారని,అధికార పార్టీ అయినా కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని కులగణన చేపట్టింది,దానిని కేంద్ర ప్రభుత్వమైన బిజెపి పార్టీ,పదేళ్లు పరిపాలించిన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ఎవరికి వారు మద్దతు తెలిపి భారత్ బందులో పాల్గొంటేబీసీ బంద్ ఎవరిపై చేసినట్లు అనే ప్రశ్న ప్రజల్లో కనబడుతోంది.ఏది ఏమైనా ప్పటికీ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు ఉరుకునేది లేదని అఖిలపక్షం నేతలు బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు యాసంరమేష్, ఆకుల జగ్గయ్య, కుమ్మరి కుంట్ల మౌనేందర్, వీరగాని మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు,బాలాజీ నాయక్, పట్నంశెట్టి నాగరాజు, పెరుమాండ్ల గుట్టయ్య, బిఆర్ ఎస్ నాయకులు వెన్నాకుల శ్రీనివాస్,పులి రామచంద్రు,బత్తినిఅనిల్గౌడ్, మంద అశోక్, వరిపెల్లి వెంకటేష్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సారంగం,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్ సిపిఎం సిపిఐ మండల కార్యదర్శి సైదులు, చిర్ర వెంకన్న, మాల మహానాడు నాయకులు యశోద భాస్కర్, కారం ప్రశాంత్, బీజేపీ నాయకులు రాస యాకి రెడ్డి, యాకన్నా, రమేష్, పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, యాకయ్య, శ్రీనివాస్, ప్రశాంత్, పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం మండల వ్యాప్తంగా నిరసనలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 18 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో,బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్కు మద్దతుగా ఇల్లందు-మహబూబాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార,వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్,తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ,నాయిని శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, రామారావు,కురియాల చంద్రయ్య,ఆకుల వెంకటేశ్వర్లు,నామ బాబురావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,క్రాంతి,రేపాకుల వెంకన్న,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, రామకోటి పాల్గొన్నారు.

## అల్లుకున్న తీగలు పొంచి ఉన్న ప్రమాదం

- భయాందోళనలో స్థానికులు





దంతాలపల్లి,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉన్నది. పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ తో పాటు స్తంభాలు,వైర్లను చెట్ల కొమ్మలు,పిచ్చి మొక్కల తీగలు చుట్టేశాయి. కరెంటు తీగలను అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం దగ్గర, ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా, ఎస్టీ బాలుర వసతి గృహం ముందు ఉన్న స్తంభాలతో పాటు మరికొన్ని చోట్ల పిచ్చి మొక్కలు తీగలు అల్లుకున్నాయి. వర్షాలు వస్తే వర్షం నీటిక కింది నుంచి పారిన చెట్ల తీగల నుంచి కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని విద్యుత్ అధికారులే చెబుతుంటారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను,అల్లుకున్న తీగలను తొలగించి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మీద భారం పడకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడీ నూతన కమిటీ ఎన్నిక



కొడకండ్ల, అక్టోబర్18 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్స్ నూతన కమిటీనీ శనివారం మండల కేంద్రంలో ని రైతు వేధికలో ఏకగ్రీవంగా గా ఎన్నుకున్నారు. అధ్యక్షు రాలు గా బొమ్మర గ్రామం కు చెందిన పెంతల బిక్షమమ్మ, ఉపాధ్యక్షులుగా రామవరం గ్రామంకు చెందిన గిరగాని అమరా వతి,కార్యదర్శిగా సింగరాజుపల్లి గ్రామంకు చెందిన కొమ్ము మంగ, కోషాధికారిగా నర్సింగాపురంకు చెందిన దండంపల్లి పద్మ ఉప కోషాధికారి గా దేవరుపుల గ్రామంకు చెందిన కారుపోతుల భాగ్యా, సహాయ కార్యదర్శి గా వావిలాల గ్రామం కు చెందిన పేరం ఉమారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిణి వినోధ తెలిపారు. ఈ సందర్భంగా కొడకండ్ల ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల నుండి వచ్చిన అంగన్వాడి టీచర్లు నూతనంగా ఎన్నికైన కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- మరిపెడలో వేర్వేరుగా నిరసన తెలిపిన ప్రధాన పార్టీలు
- బీజేపీ నాయకులు సైతం బీసీ రిజర్వేషన్‌కు మద్దతు
- ఏకతాటిపైకి రాని ప్రధాన పార్టీ బీసీ నేతలు



మరిపెడ,అక్టోబర్ 18,మేజర్,మేజర్ (న్యూస్): జనాభా ప్రాతిపదికన అత్యధిక శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శనివారం రాష్ట్ర బీసీ జేఏసీ చేపట్టిన బందుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి.బంద్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వ్యాప్తంగా వర్తక వ్యాపారులు స్వచ్ఛందగా బంద్ పాటించగా,మూడు ప్రధాన పార్టీల్లోని బీసీ నాయకులు వేర్వేరుగా జాతీయ రహదారిపై నిరసన తెలియజేశారు.తొలుత కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పాఠశాలలు,బ్యాంకులు, వ్యాపార సముదాయాలు మూయించారు.టీడీపీ, సీపీఎం,ఎస్ఎఫ్ఐ,కేవీపీఎస్ నాయకులు ఉదయం కాంగ్రెస్‌తో పాటుగా నిరసన తెలిపాయి. అనంతరం మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఎదుట రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ నాయకులు గంధసిరి అంబరీష,షేక్ తాజోద్దీన్, సీపీఐఎం జిల్లా కార్యదర్శి అల్వాల వీరన్న,మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో, బిజెపి వ్యవహరిస్తున్న విధానం బీసీలకు అనుకూలంగా లేదని విమర్శించారు.ఒకవైపు రాష్ట్రంలో బీసీ బందుకు మద్దతు తెలుపుతూ, మరొకవైపు రిజర్వేషన్లను పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా అడ్డుపడుతుందని బిజెపిని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ద్వంద విధానాన్ని విడనాడాలని,కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం బీసీ బిల్లును పార్లమెంట్లో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు రాంలాల్,కాంగ్రెస్ నాయకుడు గుండగాని వెంకన్న,గంధసిరి కృష్ణమూర్తి, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,అక్కినపల్లి సాయి కుమార్, జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల ముఖేష్,కార్యదర్శి మామిడాల మునేష్,బీసీ నాయకులు గంధసిరి కృష్ణ, దిగజర్ల శ్రీను,రాంపెల్లి రవి, కొమ్ము నరేష్,దుస్స నర్సయ్య,రేఖ వెంకటేష్వర్లు, సిపిఐఎం నాయకుడు బాణాల రాజన్న,బోడపట్ల రాజశేఖర్,కందాల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండీ రషీద్,బీసీ సంగం మండల నాయకులు అబ్బయ్య,గుండెగాని సుందర్, నరేష్,వినయ్, సాయి, రంగనాథ్, పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర బందుకు మద్దతుగా ధర్నా

# నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

- బీసీల పై బీజేపీ బిఆర్ ఎస్ పార్టీల కుట్ర
- సిద్దన రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



చెన్నారావుపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రజలను మోసం చేయడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ లు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారి పైన బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుష ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ బందు కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు చేరుకొని బందులో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత మా నాయకుడు రాహుల్ గాంధి అని అన్నారు..కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును 42 శాతం ఇస్తూ జీవో ఇచ్చి గవర్నర్ వద్దకు పంపిస్తే ఆమోదించకుండా అడ్డుకొని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తూ బీసీ పట్ల సవితి తల్లీ ప్రేమ కురిపిస్తూ మభ్య పెడుతున్నారని ఎద్దేవా చేశారు..... బీసీ ల పట్ల బిజెపి కి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉన్న బిల్లుని పాస్ చేయించాలని బిజెపి నేతలకు సవాల్ విసిరారు..బిజెపి బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే నని అన్నారు..బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్ కె దక్కిందని గుర్తు చేసారు..బలహీన వర్గాల అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యం అవుతుందని బీసీ ల పట్ల చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకే ఉందని మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ నాయకులు,మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్, బీసీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



# రాష్ట్ర బందులో పాల్గొన్న బిజెపి నాయకులు

- బిజెపితోనే సాధ్యం కానున్న బీసీ రిజర్వేషన్లు
- బిజెపి మండల అధ్యక్షులు రామకృష్ణ



శాయంపేట, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బందుకు మద్దతు తెలుపుతూ మండల బిజెపి నాయకులతో కలిసి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక బీసీలను మభ్యపెడుతూ బీసీలను మోసం చేసే కుట్ర పన్నుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ బీసీ వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందని, కాంగ్రెస్ పార్టీ చేసే బీసీ వ్యతిరేక విధానాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందిని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా మోసపూరిత హామీలతో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి అనేది లేదని ఎప్పటికైనా బీసీలకు న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి,సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, జిల్లా ఓబిసి మోర్చ నాయకులు ఉప్పు రాజు,మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కురాకుల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ లో పాల్గొన్న పద్మశాలిలు

- పట్టణంలో పద్మశాలీలు బైక్ ర్యాలీతో నిరసన
- బీసీ అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం
- బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుంది: గాజుల సాంబయ్య
- ప్రజలు,వ్యాపారవేత్తలు,విద్యార్థులు బీసీ సమాజ ఐక్యతను చాటాలి: జగన్
- 42 శాతం రిజర్వేషన్లు సమాజ అభివృద్ధికి దోహదం: లింగమూర్తి



నర్సంపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే న్యాయమైన డిమాండ్‌కు బీసీ అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. 'బంద్ ఫర్ జస్టిస్' (న్యాయం కోసం బంద్) పేరిట సాగుతున్న ఈ పోరాటానికి నర్సంపేటలోని సకల జనులు, రాజకీయ పార్టీలు, విద్యార్థి, ప్రజా సంఘాల నుంచి పూర్తి మద్దతు కూడగట్టుకొని.అఖిలభారత పద్మశాలి సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. అధ్యక్షులు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని పద్మశాలీలు వాపోయారు. ఈ కార్యక్రమంలో బంక పరమేష్, ఆడెపు చంద్రశేఖర్, వడిచర్ల సమ్మయ్య, బాసాని సుదర్శన్, ఆడెపు రమేష్, సామల కమలాకర్, సామల రాజు, బలభద్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో బంద్ విజయవంతం

## - అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు




దేవరుప్పుల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు చేపట్టిన రాష్ట్ర బంద్ శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలో విజయవంతం చేశారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సంఘాలు ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు తెలంగాణ బంద్ నిర్వహించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ తెలంగాణ బంద్ ను నిర్వహించారు. రిజర్వేషన్ల కోసం నిర్వహిస్తున్న బీసీ బంద్ సెగ కేంద్ర ప్రభుత్వానికి తగలాలని అన్నారు. ఆస్పత్రులు, మెడికల్ షాపులు మినహాయించి అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, విద్యా సంస్థలు మూసి వేసి బంద్‌లో పాల్గొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేయడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ప్రతిపక్ష బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహులు వివిధ ప్రజా సంఘాల ప్రతిపక్షాల అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బంద్ విజయవంతం

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘము (పి.డి.ఎస్.యూ)
- భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీ.ఎస్.ఆర్.వీ)
- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏం.ఎస్.ఏఫ్)
- వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

నర్సంపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం వివిధ పాఠశాలలను, కళాశాల లను బందు చేపించిన అనంతరం పి.డి.ఎస్.యూ.రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్,బీ.ఆర్.ఎస్.వీ డివిజన్ కన్వీనర్ సదరం వినయ్,బీ.ఆర్.ఎస్.వీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, ఎం.ఎస్.ఏఫ్.జిల్లా అధ్యక్షులు సిద్దు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఏసి) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్కు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బందులో పాల్గొనడం జరిగింది అని అన్నారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9 పై హైకోర్టు స్టే విధించడంతో చెల్లని జీవోను తీసుకొచ్చి బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని దుయ్యాపట్టారు. ఇప్పటికైనా బీ.జే.పీ ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్,బీజేపీ లు బీసీలకు చేసిన వాగ్దానాలు మాటలకే పరిమితం అయ్యాయని తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కాలయాపన చేస్తూ బీసీ ప్రజలను మోసం చేస్తున్నారని.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 తెలంగాణ బీసీ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిందని.కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణకు వచ్చి ప్రసంగించడం కాదు.నిజమైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీల కోసం బిల్లు ప్రవేశపెట్టాలి, పోరాటం చేయాలి.లేకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలు, తెలంగాణ ప్రజలు ఈ రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు, బిఆర్ఎస్వి, ఎమ్మెస్ ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు, నవదీప్,భార్గవ్,నిమ్మల రాకేష్, కళ్యాణ్, సందీప్, రాజు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

## - ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్

దేవరుప్పుల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ల పిలుపు మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి,పాలకుర్తి నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ అధ్యక్షతన బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించగా అందుకు పూర్తి మద్దతు తెలిపిన కళాశాల, పాఠశాలల విద్యార్థులు అధ్యాపక బృందం. తెలంగాణ రాష్ట్రబంద్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా దేవరుప్పుల మండలలోని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేసి తెలంగాణ బంద్ ను విజయవంతం చేశామని కొంగరి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత మొగులయ్య, జిలకర కిషన్, చింత ఉపేందర్, భాషిపాక కుమార్, మోత్కూరి సాయి కిరణ్, సాయి, బాకీ ముకేశ్, పాల్గొన్నారు.



# న్యాయవిభాగంపై అవగాహన






శాయంపేట, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు న్యాయవిభాగంపై శనివారం జరిగిన కార్యక్రమానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం మాధవి అధ్యక్షత వహించగా పరకాల జూనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీ సాయి శరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ బాలల హక్కులు, సంరక్షణ, బాలల చట్టాలు, బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాలు,మొదలైన అంశాలపై విద్యార్థులకు వారిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, లీగల్ సెల్ నెంబర్ ఒంటేరు రాజమౌళి, అడ్వకేట్ మేకల శ్రవణ్, లక్క శంకర్, పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బందులో పాల్గొన్న సిపిఐ నాయకులు



శాయంపేట, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ బీసీ సంక్షేమ సంఘం (బిసి జేఏసీ ) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను సిపిఐ పార్టీ మండల నాయకులు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎన్నాళ్లుగానో బీసీలు రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే ఉన్నారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించి తమ ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి చిత్తశుద్ధిని చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, టౌన్ సెక్రటరీ ఏంటి అంకుషావలి, టౌన్ సహాయ కార్యదర్శి ముంద్రాతి రమేష్, కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల రాజు, భోగి రమాదేవి, పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి ప్రియుడి ఆత్మహత్య



ఇనుగుర్తి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ప్రేమించిన అమ్మాయి వివాహానికి అంగీకరించలేదని మనస్థాపానికి గురై ఆలకుంట్ల రాజు (27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ జి.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆలకుంట్ల రాజు అనే యువకుడు జీవన ఉపాధి కోసం మంచిర్యాలలో డ్రిల్లింగ్ పనిచేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. అయితే వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న క్రమంలో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారి 8 సంవత్సరాలు గడిచింది.యువకుడు సదరు అమ్మాయితో పెళ్లి చేసుకుందామనే విషయం చెప్పడంతో గత సంవత్సరం క్రితం మా ఇంట్లో మన పెళ్ళికి అమ్మానాన్న ఒప్పుకోవడం లేదని అలకుంట్ల రాజుతో చెప్పగా మనస్థాపానికి గురై ఈనెల 15వ తారీఖున గడ్డి మందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా చికిత్స కోసం వరంగల్ గాంధీ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే తొర్రూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం 4గంటలకు మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి ఆలకుంట్ల కొమురుమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.కరుణాకర్ తెలిపారు.

సూర్య

ఆదివారం 19 అక్టోబర్ 2025

# గూడూరులో బిసి బంద్ విజయవంతం

- బంద్ కు మద్దతు తెలుపుతూ జాతీయ రహదారిపై ర్యాలీలో పాల్గొన్న అన్ని పార్టీలు
- జాతీయరహదారిపై మానవహారం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న బిసి కులసంఘాల నాయకులు
- 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేసే వరకు స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు
- మండల బీసీ జేఏసీ చైర్మన్ చీర భిక్షపతి కన్వీనర్ కట్ల విష్ణు






గూడూరుఅక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) : 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బంద్ కు పిలుపునిచ్చింది. ఈ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇస్తూ బంద్ ను విజయవంతం చేయాలని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. దీంతో గూడూరు మండల కేంద్రంలో వాణిజ్య షాపులు అన్ని స్వచ్ఛందంగా మూసివేశారు అనంతరం జాతీయ రహదారిపై మానవ హారంగా ఏర్పడి నినాదాలు ఇస్తూ నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని జాతీయ రహదారి 365 పై అంబేద్కర్ సెంటర్ నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీసీ చైర్మన్ చీరభిక్షపతి కన్వీనర్ విష్ణు లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లను షెడ్యూల్ 9 లో చేర్చి బీసీ లకు న్యాయం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్రం సహకరించాలని, న్యాయస్థానాలు అనుకూలంగా తీర్పు ఇవ్వాలని బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు లభించేదాక పోరాటం చేస్తూనే ఉంటామని వారన్నారు.

# బీసీ బంద్ విజయవంతం



## - బంద్‌లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు

కేసముద్రం,అక్టోబర్ 18: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు స్టేకు నిరసనగా బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా కేసముద్రం మండలంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం ,ఎంసీపీఐ యు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా బంధాల ఆధ్వర్యంలో ఆయా పార్టీల జెండాలను చేబూని వేరువేరుగా బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరు వ్యాపారులు, హోటల్లు, వివిధ వ్యాపార సంస్థలు యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించగా,ఆయా పార్టీల ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంతో పాటు మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వివిధ వ్యాపార సంస్థలు, షాపులను మూసివేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు వేరువేరుగా మాట్లాడుతూ..జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు తగ్గడంతో తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేదాకా ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, జిల్లా ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, బండారు వెంకన్న, మహమ్మద్ అయూబ్ ఖాన్, షేక్ ముజ్జు, పోకల శ్రీనివాస్, నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్, మహమ్మద్ తాజుద్దీన్, సుందర్ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సీనియర్ నాయకులు మోడెం రవీందర్ గౌడ్, శతకోటి నరేష్ యాదవ్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బిర్రు వెంకన్న, కూన భద్రాద్రి, గుణగంటి అశోక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రమేష్, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి, మండల సీనియర్ నాయకులు గాంతి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, సింగంశెట్టి మధుకర్, సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్, కౌటం ఉపేందర్, నలమాస వీరస్వామి, ఎర్రోజు కరుణాకర్, దాసరి సాయిలు, కన్నెబోయిన బిక్షపతి, సిపిఎం నాయకులు గొడిశాల వెంకన్న, బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్, జల్లే జయరాజ్, సోమారపు ఎల్లయ్య, నీరుటి జలంధర్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్, బట్టు నాగేశ్వరరావు,కొట్టం అంజయ్య, ఎంసీపీఐయు జిల్లా నాయకులు కంచ వెంకన్న, బొల్లోజు రామ్మోహన చారి, మాచర్ల వెంకన్న, ఆవుల కట్టయ్య, జానకి రాముడు తోపాటు ఆయా పార్టీల, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# నేడు నర్సంపేట లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్



నర్సంపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి నాయక త్వంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్య క్రమాన్ని రేపు ఉదయం 10 గంటలకు నర్సంపేట పట్టణం లోని మాదన్నపేట రోడ్లో సిటిజన్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించడం జరుగుతుం దని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు.యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# బీసీ బందు విజయవంతం




దేవరుప్పుల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై ఇటీవల హైకోర్టు జారీ చేసిన స్టే కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ దేవరుప్పుల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విజయవంతం చేశారు. ఈ బంద్‌కు దేవరుప్పుల మండలంలోని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ వంటి మిత్రపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీజేపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో ఏకతాటిపైకి వచ్చాయి. తెలంగాణలో బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సరైన వాటా దక్కేలా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు అభినందించారు. హైకోర్టు గడువులోగా ప్రతిపక్షాలు తమ మద్దతును ప్రకటించి, బీసీలకు న్యాయం జరిగేలా సహకరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కడబోయిన గణేష్, తోటకూరి పాండు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్ నాయక్, సీనియర్ నాయకులు ఓడపెల్లి రవి, బోనగిరి యాకస్వామి, రామచంద్రు నాయక్, రెడ్డిరాజుల రమేష్, కడబోయిన వెంకన్న, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, లోడంగి అశోక్, జక్కుల గంగరాజు, దౌపాటి నరసయ్య, పసునూరు సుధాకర్, పెద్ది సోమయ్య, తీగల వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని బక్కెర శ్రీహరిని



కొడకండ్ల,అక్టోబర్18 మేజర్ న్యూస్ (సూర్య) ములుగులో జరిగిన అండర్ బి17 జిల్లా స్థాయి కరాటే పోటీలలో కొడకండ్ల మండల కేంద్రంలోని టిఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాల విద్యార్థినిగోల్డ్ మెడల్ సాధించింది. త్వరలో పెద్దపల్లి లో జరిగే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయినట్లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపల్ శ్రీ తమ్మి దిలీప్ కుమార్,పిఈటీ , ఉపాధ్యాయ బృందం విద్యార్థునికి అభినందనలు తెలియజేసినారు.

# బీసీ రాష్ట్ర బందుకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**– బీసీల పై బీజేపీ బిఆర్ఎస్ పార్టీల కుట్ర**
**– కమలాపురం రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు**



ఆత్మకూరు అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రజలను మోసం చేయడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ లు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ అన్నారు.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ అద్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ప్రధాన రహదారి పైన బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుష ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బీసీ బందు కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు చేరుకొని బందులో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత మా నాయకుడు రాహుల్ గాంధి అని అన్నారు..కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును 42 శాతం ఇస్తూ జీవో ఇచ్చి గవర్నర్ వద్దకు పంపిస్తే ఆమోదించకుండా అడ్డుకొని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తూ బీసీ పట్ల సవితి తల్లి ప్రేమ కురిపిస్తూ మభ్య పెడుతున్నారని ఎద్దేవా చేశారు బీసీ ల పట్ల బిజెపి కి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉన్న బిల్లుని పాస్ చేయించాలని బిజెపి నేతలకు సవాల్ విసిరారు.బిజెపి బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే నని అన్నారు..బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్ కె దక్కిందని గుర్తు చేసారు..బలహీన వర్గాల అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యం అవుతుందని బీసీ ల పట్ల చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకే ఉందని మండల అధ్యక్షుడు రమేష్ అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల కమిటీ నాయకులు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ ఎంపిటిసిలు అర్షం వరుణ్ గాంధీ, మాజీ జెడ్పిటిసిలు కక్కెర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి మండల సమన్వయ సభ్యులు ముద్దం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు గొర్ల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు కాడబోయిన మొగిలి, కాడబోయిన అంజలి రమేష్, మిరియాల రవికుమార్,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, లక్కర్సు కుమారస్వామి, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల మైనార్టీ సెల్ ఎండి అబుదుల్ గఫూర్ ,యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు అలువాల రవి, ఉడుత మహేందర్, చిమ్మని దేవరాజు వడ్డేపల్లి ప్రసాద్ , పార్శ మల్లేశం, ముద్ధం కృష్ణంరాజు,మహిళ కాంగ్రెస్, బీసీ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బంద్ ఇనుగుర్తిలో విజయవంతం



ఇనుగుర్తి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు స్టే ఇవ్వడంతో నిరసనగా బీసీ సంఘాల జేఏసీ మరియు ఐకాస పిలుపుమేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది.ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం,ఎంసీపీఐయు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా బంధాల ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, చిరు వ్యాపారస్తులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు, కార్మికులు, చిరు వ్యాపారస్తులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 18 మేజర్ న్యూస్): బంద్ కు మద్దతు తెలిపిన ఎం ఆర్ పి ఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు వివిధ సంఘాలకి కృతజ్ఞతలు తెలిపిన బీసీ జె ఏ సి. జనగామ జిల్లాలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర బీసీ జె ఏ సి బంద్ ను జనగామ జిల్లా బీసీ జె ఏ సి కన్వీనర్ సెవెల్లి సంపత్ అధ్యక్షతన విజయవంతం చేసింది. ఈరోజు ఉదయం 5గం,,ల నుండి బీసీ జె ఏ సి నాయకులు చౌరస్తా చేరుకొని ఆర్ టి సి డిపో కి తాళం వేసి బంద్ ను ప్రారంభం చేశారు. 100 కు పైగా బైకులతో జిల్లా కేంద్రంలో ప్రతీ రోడ్డు తిరుగుతూ బంద్ ను విజయవంతం చేయాలని, 42శాతం బి సి రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు. బీసీ జె ఏ సి బంద్ కు ఎం ఆర్ పి ఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, వివిధ రాజకీయ పార్టీలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, జాయ మల్లేశం, పండుగ హరీష్, దూడల సిద్దయ్య గౌడ్, డా కల్నల్ బిక్షపతి, మెడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, రామేశ్వర చారి, మల్లిగారి రాజు చింతకింది మల్లేష్, గదెపాక రాం చందర్, ఉడుగుల కిష్టయ్య, కొల్లిపాక నరసింహులు,చౌదరిపల్లి శేఖర్, కంచె రాములు, నాగపురి కిరణ్ , బక్క నాగరాజు, సాదిక్ అలీ, ఆర్ టి ఎ మెంబర్ అభి గౌడ్, వారాల రమేష్,ఎం ఆర్ పి ఎస్ నాయకులు సునీల్, బోట్ల మహేష్, రవీందర్, డా రాజమౌళి, బైరు బాబు, గంగా బావని, రేఖ, లలన శ్రీ, ఉల్లెంగుల సందీప్, శ్రీను, పులిగిల్ల శివ, లోక్కుంట్ల ప్రవీణ్, మేకల కళింగ రాజు, చిర్ర వీరస్వామి, మౌనిక యాదవ్, ప్రశాంత్ యాదవ్, మేకల సమ్మయ్య, అభిలాష్, వెంకన్న, చారి, టి జి వి పి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, వి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లా రాహుల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, చిక్కుడు నాగేష్, చందు, ముక్క విష్ణు, శడ నరేశ్, గడ్డం కృష్ణ, సేవెల్లి మధు, మంగ రామకృష్ణ, కాగితాల అజయ్, కాముని శ్రీనివాస్, రమేష్, సిద్ధులు, శ్రీరామ్, సంజీవ బలమైన సంపత్, శ్రీనివాస్, పాల్గొన్నారు..

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**– ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్**



ఇనుగుర్తి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్ శనివారం ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు మరియు ప్రజలతో సంబంధాలపై ఎస్పీ గారు సమీక్ష చేశారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణను కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు,కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు

దేవరుప్పుల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జనగామ జిల్లా 3వ మహాసభ ఘనంగా నిర్వహించబడనుంది. ఈ మహాసభలో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఈ మహాసభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ చాగంటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై, పంచాయితీ ఉద్యోగుల సమస్యలు, వేతన సవరణలు, శాశ్వతీకరణ, భద్రతా చర్యలు ఉద్యోగ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా సిఐటియు అధ్యక్షులు శ్రీ రాపర్తి రాజు జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న జిల్లా కార్యదర్శి నారోజు రాంచందర్ జిల్లా కోశాధికారి శ్రీ బస్వ రాంచందర్ దేవరుప్పుల మండల అధ్యక్షులు సంగి కరుణాకర్ మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షులు గానగాని ఉప్పలయ ఐలయ్య ప్రత్యేకంగా పాల్గొని సభను విజయవంతం చేయనున్నారు. జిల్లాలోని అన్ని పంచాయితీ ఉద్యోగులు ఐక్యంగా ఈ మహాసభలో పాల్గొని తమ ఐక్యతను, సమైక్యతను బలపరచాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపును సాధించకపోయి బందుకు మద్దతు తెలపడం ఎంతవరకు సమంజసం

**– బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి**



నెల్లికుదురు అక్టోబర్18 మేజర్ న్యూస్(సూర్య) : అధికార పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలు 42 శాతం బిసిరిజర్వేషన్లు సాధించక పోయి బందుకు మద్దతు తెలపడం ఎంతవరకు సమంజసం అని బారాస పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇరువురు బిసి రిజర్వేషన్ ఆమోదిస్తే ఇక రిజర్వేషన్ను ఆపేదెవరు అని ప్రశ్నించారు. పార్లమెంటులోరాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ పెంపు సాధించా ల్సింది పోయి కాలయాపన చేస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఏ పార్టీ బిల్లు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.నేడు జరిగిన భారత్ బంద్ లో అన్ని పార్టీల అఖిలపక్ష నేతలు మద్దతు పలకడంతో ప్రజలు ఒక రకమైన అయోమయానికి గురవుతున్నారని అన్నారు.